
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 17, ఆగష్టు 2025
16 పేజీలు

# రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంది..



16వ పేజీలో..

భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి

# సిబ్బంది కొరత ఇంకెన్నాళ్ళు?



2 లో..

## పని భారంతో ఇబ్బంది..

విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత

ఏళ్ల తరబడి భర్తీకి నోచని వైనం

అత్యవసర సర్వీసు కావడంతో తప్పని తిప్పలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : అత్యవసర సర్వీసులలో విద్యుత్ శాఖ ఒకటి. నిరంతరం విద్యుత్తు సరఫరా చేస్తూ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. కొద్దిసేపు కరెంటు పోయిందంటే సిబ్బందికి వినియోగదారులు ఫోన్లమీద ఫోన్లు చేస్తుంటారు. సిబ్బందిని బుక్క తిప్పుకోనీయరు. రోజుకు 24 గంటలు సంవత్సరంలో 365 రోజులు ప్రజలకు సర్వీసు ఇవ్వక తప్పదు. గృహాలకు, వ్యవసాయానికి సంబంధించిన కనెక్షన్లు పారిశ్రామిక రంగానికి సంబంధించిన కనెక్షన్లు పెద్ద మొత్తంలో ఉంటాయి. రోజురోజుకు విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరగడంతో పాటు విద్యుత్ వినియోగదారుల సంఖ్య కూడా పెరుగుతుంది. విద్యుత్తు లేని గృహము లేదు. ప్రతి ఒక్కరూ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించుకొని వినియోగించు కునేందుకు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

### మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి పూర్తి చేసుకోవాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, ఆగస్టు16, ప్రభాతవార్త: అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. అన్నారు.శనివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సమావేశ మందిరంలో తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా రెడ్డి, అదనపు కలెక్టర్ పి. రాంబాబు లతో కలిసి సూర్యాపేట రూరల్ ,చివ్వెంల మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను పంపిణి చేశారు.



2వ పేజీలో...

# సఖి సెంటర్ ద్వారా మహిళలను ఆదుకుంటాం..

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 16: సత్తి కేంద్రానికి వచ్చే మహిళలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె సఖి కేంద్రాన్ని సందర్శించారు. సఖి సెంటర్ అందిస్తున్న సేవలు అందులోని విజేతలుగా ఉన్న మహిళలని జిల్లాలో గుర్తించి వారికి గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ సెంటర్ ఫర్ ఓల్డ్ సాలిదారిటీ వారి ఆర్థిక సౌజన్యంతో జిల్లాల్లో గుర్తించబడిన సఖి విజేతలకు ఈరోజు 17 మందికి కుట్టు మిషన్లను పంపిణీ చేసి బాధితులకి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



2వ పేజీలో...

# పని భారంతో ఇబ్బంది

### విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత
### ఏళ్ల తరబడి భర్తీకి నోచని వైనం
### అత్యవసర సర్వీసు కావడంతో తప్పని తిప్పలు
### ఖాళీ పోస్టుల భర్తీకి డిమాండ్

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** రోజురోజుకు గృహాల నిర్మాణము పెరుగుతుంది. అందుకు అనుగుణంగా గృహ కనెక్షన్లు పెరుగుతు న్నాయి. విద్యుత్ వినియోగం అధికమవుతుంది. కనెక్షన్ల సంఖ్య పెరుగు తుంది. అదేవిధంగా వ్యవసాయానికి సంబంధించి కనెక్షన్ల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. లో వోల్టేజ్ సమస్య నివారణ నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు కూడా పెరుగుతుంది. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడంతో కనెక్షన్ల సంఖ్య కూడా పెరిగింది. గృహజ్యోతి పథకం ప్రభుత్వము ప్రవేశపెట్టిన తర్వాత కనెక్షన్ల సంఖ్య మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో పెరుగుతున్న కనెక్షన్ల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని పెంచకపోవడం ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందిపై పని భారం పెరిగింది. దీంతో గ్రామాల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా వేసవికాలం, వర్షాకాలంలో క్షణం తీరిక లేకుండా విద్యుత్ సిబ్బంది పనిచేయాల్సి ఉంటుంది. చలికాలంలో పెద్దగా విద్యుత్ వినియోగము ఉండని నేపథ్యంలో కొంతమేరకు విద్యుత్ సిబ్బందికి ఉపశమనం కలుగుతుంది. మిగిలిన రెండు కాలాలలో మాత్రం ఉరుకుల పరుగులు పెడుతూ పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తే తప్ప సిబ్బంది ఇబ్బంది తొలగదు. కొన్ని గ్రామాలలో ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకొని పని చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రమాదాలు చోటు చేసుకుంటే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. సూర్యాపేట జిల్లాలో గృహ విద్యుత్ కనెక్షన్లు 4,51,501 ఉన్నాయి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 1,54,270 ఉన్నాయి. కనెక్షన్లకు తగిన విధంగా సిబ్బందిని పెంచకపోవడం సమస్యలు ఏర్పడుతున్నాయి. విద్యుత్ శాఖలో పదోన్నతులు కల్పిస్తుండడంతో కిందిస్థాయిలో పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. ప్రభుత్వము నోటిఫికేషన్లు జారీ చేసి భర్తీ చేయకపోవడంతో అదేవిధంగా ఉండిపోతున్నాయి. ఉన్న వారి పైనే పని భారం పడుతుంది. ఏ క్షణాన ఎక్కడ విద్యుత్ సమస్య వస్తుందో తెలవని పరిస్థితి. సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగానే వెంటనే బయలుదేరాలి. అందుకు సిబ్బంది అవసరం. 2019లో ప్రభుత్వము జూనియర్ లైన్మెన్ పోస్టులను భర్తీ చేసింది. కొందరు అసిస్టెంట్ లైన్మెన్లుగా పదోన్నతులు పొందారు. దీంతో జూనియర్ లైన్మెన్ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. అసిస్టెంట్ లైన్మెన్లు ఇతర సిబ్బంది జూనియర్ లైన్మెన్ బాధ్యతలను నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. సూర్యాపేట జిల్లాలో కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, సూర్యాపేట నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలో సూర్యాపేట, హుజూర్నగర్ రెండు విద్యుత్తు డివిజన్లు ఉన్నాయి. ఒక్కొక్క డివిజన్ పరిధిలో 1500 సర్వీస్ లకు ఒక జూనియర్ లైన్మెన్ 3000 సర్వీసులకు అసిస్టెంట్ లైన్మెన్ 4500 విద్యుత్తు కనెక్షన్లకు లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్ ఉండాలి. రెండు డివిజన్ల పరిధిలో 534 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా 405 మంది మాత్రమే ఉన్నారు. 129 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో ఫోర్ మెన్లు 12 మంది ఉండాల్సి ఉండగా 8 మంది మాత్రమే ఉన్నారు. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. లైన్ ఇన్స్పెక్టర్లు 50 మంది ఉండాల్సి ఉండగా 48 మంది పనిచేస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 170 లైన్మెన్ పోస్టులు ఉండగా 159 మంది పనిచేస్తుండగా 11 ఖాళీగా ఉన్నాయి. 130 అసిస్టెంట్ లైన్మెన్లు ఉండగా 80 మంది పనిచేస్తుండగా 50 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 172 జూనియర్ లైన్మెన్ లకు 110 మంది మాత్రమే పనిచేస్తుండగా 62 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎక్కువగా జూనియర్ లైన్మెన్లు అసిస్టెంట్ లైన్మెన్ పోస్టులు ఖాళీగా ఉండటంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జిల్లాస్థాయిలో ఉన్నత అధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహించేటప్పుడు సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోవటం లేదు. రోజురోజుకు విద్యుత్ శాఖలో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెడుతూ వినియోగదారుల సంక్షేమానికి పాటుపడు తున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఖాళీ పోస్టులను భర్తీ చేయక పోవడం కొత్తగా పోస్టులు మంజూరు చేయకపోవడం సరైనది కాదని పలువురు వినియోగదారులు పేర్కొంటున్నారు. ఎక్కడైనా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే ప్రజలు, రైతులు సహకరిస్తేనే సిబ్బంది కూడా యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతులు జరిపించే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో సిబ్బంది సమస్యను పరిష్కారం చేయాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం కూడా విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేస్తూ అవసరం ఉన్న చోట ఏర్పాటు చేస్తుంది. కానీ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంలో మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తుంది. దీంతో ట్రాన్స్ఫార్మర్ల వద్ద విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఫెన్సింగ్ కు సంబంధించి మెటీరియల్ను ప్రభుత్వము సరఫరా చేసి ఏర్పాటు చేస్తే విద్యుత్ ప్రమాదాలను ట్రాన్స్ఫార్మర్ల వద్ద నివారించవచ్చు. ట్రాన్స్ఫార్మర్లు ఓపెన్ గా దర్శనమిస్తుండటంతో మనుషులు, పశువులు విద్యుత్ ఘాతానికి గురి కావలసిన సంఘటనలు నెలకొంటున్నాయి. రహదారులకు ఇరువైపులా, వ్యవసాయ భూముల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వందల సంఖ్యలో ఓపెన్ గా దర్శనమిస్తున్న సంగతి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. కొంత మెటీరియల్ కొరత కూడా సిబ్బందికి సమస్యగానే తయారయింది. విద్యుత్ శాఖ అత్యవసర సర్వీస్ కావడంతో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు అదనంగా పోస్టులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు కోరుతున్నారు.




### సఖి సెంటర్ ద్వారా
# మహిళలను ఆదుకుంటాం..

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 16:** సఖి కేంద్రానికి వచ్చే మహిళలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె సఖి కేంద్రాన్ని సందర్శించారు. సఖి సెంటర్ అందిస్తున్న సేవలు అందులోని విజేతలుగా ఉన్న మహిళలని జిల్లాలో గుర్తించి వారికి గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ సెంటర్ ఫర్ ఓల్ట్ సాలిడారిటీ వారి ఆర్థిక సౌజన్యంతో జిల్లాల్లో గుర్తించబడిన సఖి విజేతలకు ఈరోజు 17 మందికి కుట్టు మిషన్లను పంపిణీ చేసి బాధితులకి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి అందుతున్న సేవలలో జాప్యం జరిగినట్లయితే ప్రభుత్వం చిత్తశుద్ధితో పోలీస్ మరియు న్యాయ శాఖల సమన్వయంతో త్వరితగతిన న్యాయం జరగడం కోసం కృషి చేస్తామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా సఖి విజేతలకు వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి వారికి ఏ విధమైన సహాయం చేసినట్లయితే భవిష్యత్తులో మీరు ముందుకు వెళ్లగలుగుతారన్నారు. వీరిని ముందుకు తీసుకెళ్లడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయం ఏ మేరకు అవసరం ఉన్నదో గుర్తించి వీరి కోసం జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సఖి విజేతలకు న్యాయం జరిగేలా చూడడం జరుగుతుందని అన్నారు. సఖి కేంద్రం ద్వారా నెలకు సుమారుగా 60 నుంచి 70 కేసులు రావడం జరుగుతుందని, వారికి జిల్లాలో ఐదు రకాలైన సేవలను ఒకేచోట అందించడంతోపాటు వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా సిబ్బంది కృషి చేయడం జరుగుతుందని అన్నారు సఖి విజేతలు మానసిక స్థైర్యాన్ని పెంపొంది బలంగా దృఢంగా ఉండి వారు వారి కుటుంబ సభ్యుల సహకారంతో విజేతలుగా తయారవ్వాలని పిలుపునిచారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి కృష్ణవేణి, గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ డైరెక్టర్ సుమలత, సఖి సిబ్బంది సునీత, వరుణ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

### మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి పూర్తి చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, ఆగస్టు16, ప్రభాతవార్త:**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు,రాష్ట్ర వ్యాప్తంగా హుజూర్నగర్ నుండి సన్నబియ్యం , తిరుమలగిరి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయటం సూర్యాపేట జిల్లా అదృష్టం అని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీలో భాగంగా, శనివారం చివ్వెంల మండలంలో 1856 నూతన రేషన్ కార్డులు, 526 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతున్నదని, అలాగే సూర్యాపేట రూరల్ మండలంలో 1654 రేషన్ కార్డ్స్, 740 ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలు అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. రేషన్ కార్డులు రాని వారు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, కొత్త కార్డుకు మీ సేవ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉంటే తహసీల్దార్ పరిశీలించి పౌర సరఫరాల శాఖ ద్వారా కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. సన్నబియ్యం పంపిణీలో రేషన్ డీలర్లుకీలక పాత్ర పోషించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం 400 నుంచి 600 చదరపు అడుగులలోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని చెప్పారు.ముగ్గులు పోసిన తర్వాత ఫొటో క్యాప్చర్ చేస్తామని, బేస్ మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ లెవెల్ గోడలు పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తి కాగానే 2 లక్షల రూపాయలు, ఇల్లు పూర్తి కాగానే లక్ష రూపాయలు ఇలా నాలుగు దశలలో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని, ట్రాన్స్పోర్ట్ ఖర్చులు లబ్ధిదారులు భరించాలని , తాపీ మేస్త్రీలు, సిమెంటు,ఇనుము తదితర నిర్మాణసామాగ్రి ధరలు అదుపులో ఉంచేందుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేశామని, ఈ బృందం సమావేశం ఏర్పాటు చేసుకొని మేస్త్రీలతో, వ్యాపారస్తులతో మాట్లాడి ధరలను అదుపులో ఉంచేలా చూస్తుందని తెలిపారు.ఏమైనా సందేహాలు ఉంటే మండల స్థాయిలో హౌసింగ్ ఏ ఇ ని, గ్రామస్థాయిలో గ్రామ సెక్రెటరీ ని సంప్రదించాలని, నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను పరిశీలించి ప్రతివారం నగదును లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి .మాట్లాడుతూ పేదవారి ఆత్మ గౌరవనికి రేషన్ కార్డులు చిహ్నం అని అన్నారు. సూర్యాపేట జిల్లా నుండే సన్నబియ్యం , నూతన్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించినందుకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా ధనవంతులతో పాటు, పేదవారు సన్న బియ్యం తినాలనే ఆలోచన మన ముఖ్యమంత్రికి,మంత్రికి రావటం వారి గొప్పతనం అని కొనియాడినారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 20 లక్షల ఇండ్లు నిర్మించారని, తిరిగి ఇప్పుడు నియోజవర్గానికి 3500 చొప్పున మొత్తం 5 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం అందించడానికే సన్న బియ్యం అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వైద్య ఖర్చులు అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకు ఎల్ పి జి గ్యాస్, రైతు రుణమాఫీ అమలు చేశామని, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చామని, వ్యవసాయం దండగ అన్నదాన్ని పండగ చేసి చూపించామని చెప్పారు. సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ నూతన రేషన్ కార్డులు ఇవ్వటం, అలాగే సన్నబియ్యం ఇవ్వటం చాలా సంతోషం అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రేషన్ కార్డు లో ఎంతమంది ఉన్నా నలుగురికి మాత్రమే 4 కేజీ ల చొప్పున బియ్యం ఇచ్చారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కార్డులో ఉన్న అందరికి 6 కేజీ ల చొప్పున ఇచ్చామని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేసాక అన్ని అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు ఇల్లు త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశానికి తనను ఆహ్వానించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉన్నదని, గతంలో ఎన్నడు లేని విధంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హత ఉన్న ప్రతి పేదవాడికి అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వేణుమాధవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,డి ఎస్ ఓ మోహన్ బాబు, హౌసింగ్ పి .డి జి. సిద్దార్థ, డి ఇ జబ్బార్ అహ్మద్, ఏ. ఇ పి రాంబాబు, హౌసింగ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా, తదితరులు, పాల్గొన్నారు .

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కట్టంగూర్,ఆగస్టు 16, ప్రభాతవార్త,**

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంవద్ద ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ముందుగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం యాదవులు ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువత పాల్గొని ఎంతో ఉల్లాసంగా, ఉత్సా హంగా ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, కోమటి భాస్కర్, రెడ్డిపల్లి సైదులు, కాపుగంటి గోపి, వోరుగంటి రమేష్, గట్టిగోర్ల సత్తయ్య, ముక్కాముల వెంకన్న, ముక్కాముల యాదయ్య, ముక్కాముల శేఖర్, గాజోలు విజయ్, సుంకరబోయిన గంగాధర్, సుంకరబో యిన శ్రీను, ముక్కాముల శ్రీను, ముక్కాముల యాదయ్య, ముక్కామల వెంకన్న, గట్టిగోర్ల శ్రీకాంత్, గట్టిగోర్ల గంగరాజు, సుంకరబోయిన ఉమామహేశ్వర్, సుంకరబోయిన శివ, సుంకరబోయిన వేణు, ముక్కాముల వెంకన్న, ముక్కాముల అశోక్, ముక్కామల మణీంద్ర, ముక్కామల భరత్, ముక్కామల మధు, ముక్కామల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అచ్యుతం కేశవం...కృష్ణ దామోదరం

## కృష్ణం.. వందే జగద్గురుం..!!
### కనుల పండువగా ఉట్లు కొట్టే వేడుకలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**



గోపాలుడు, గోపికల వేషధారణతో చిన్నారులు.. ఉట్టి వేడుకల్లో ఉట్టిపడిన యువతీ యువకుల ఉత్సాహం.. మదినిండా కృష్ణ భగవానుడి ఆరాధనలో పెద్దలు.. ఏ ఊరిలో చూసినా ఆధ్యాత్మిక శోభ.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. భక్తుల కోలాహలం మధ్యన... కర్తవ్య బోధ చేసిన గీతాచార్యుడు.. దేవకీ, యశోదల ముద్దుల సుతుడైన శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆవిష్కృతమైన వైభవోపేత శోభ ఇది. శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు చిట్యాల మండల వ్యాప్తంగా శనివారం వైభవంగా జరిగాయి. కృష్ణాష్టమి వేళ ఇళ్లల్లో, ఆలయాల్లో చిన్ని కృష్ణులు, గోపికమ్మలతో సందడి నెలకొంది. వైష్ణవ క్షేత్రాల్లో తెల్లవారు జామున నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభను మయ్యాయి. భజనలు, శ్రీకృష్ణ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. సాయంత్రం గ్రామ కూడళ్లలో యువకులు ఉట్లు కొట్టే వేడుకలు కనుల పండువగా జరిగింది.

### తాళ్లవెల్లంల ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిరంలో...







తాళ్లవెల్లంల గ్రామ శివారులోని శ్రీకృష్ణ ఆర్గానిక్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో కృష్ణుడికి ప్రత్యేక పూజలతో పాటు హోమం, అభిషేకాలు, భజన, శ్రీకృష్ణుడి ఉయ్యాల పూజ నిర్వహించారు. గీతాచార్యులు కృపాశంకర్ భగవద్గీత బోధన, శ్రీకృష్ణుడి వృత్తాంతాన్ని భక్తులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు పానుగుళ్ల వెంకటేశ్వర్లు, మాలిగ రాజేంద్ర కుమార్, అమర్నాథ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఫణి, జలెంధర్, లింగస్వామి, వెంకట్, శ్రీనివాస్, శ్రీనాథ్, శిరీష, ప్రసూన, గిరి అలివేలు, సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

### పెద్దకాపర్తి యాదవ సంఘం ఆధ్వర్యంలో...



మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఉట్లు కొట్టే ఉత్సవం నయనానందకరంగా సాగింది. కృష్ణాష్టమి సందర్భంగా కొన్నితరాలుగా ఇక్కడ ఉట్లు కొట్టే సంబరంలో భాగస్వాములుగా ఉన్న యాదవులు తమ పూర్వీకుల ఆనవాయితీని కొనసాగించారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం యాదవ్ ఆసంఘం నాయకులతో కలిసి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం యువకులు కేరింతలు కొడుతూ ఉట్లు కొట్టే ఉత్సవంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెల్సూరి సైదులు, ఆవుల జానయ్య, తోటకూరి రమేష్, సాగర్ల నాగరాజు, జక్కలి మల్లేష్, యాదగిరి, తోటకూరి రామచంద్రం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*చింతపల్లి ఆగస్టు 16ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్ర గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శనివారం మండల పరిధిలోని వెంకటంపేట వద్ద చోటుచేసుకుంది. ఎస్సై ముత్యాల రామూర్తి తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని కొక్కిరాల గౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని బొత్య తండాకు చెందిన రామావత్ శంకర్ (23)దేవరకొండలోని ఒక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ అభ్యసిస్తున్నాడు. శుక్రవారం రాత్రి తమ గ్రామానికి సమీపంలోని వెంకటంపేట గేటు వద్ద తన మోటార్ సైకిల్ వాహనంలో పెట్రోల్ పోసుకునేందుకు పెట్రోల్ బంకు వద్దకు వెళ్తూ రోడ్డు దాటుతుండగా మల్లేపల్లి వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు హైదరాబాదులోని శ్రీకర ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుని తండ్రి రామవత్ తార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు...

## జంగాలవారిగూడెంలో అంగన్వాడి బిల్డింగ్ శంకుస్థాపన...

### ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి



**నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 16** మండలంలోని గుంటుపల్లి గ్రామంలోని జంగాల వారి గూడెంలో అంగన్వాడి బిల్డింగ్ 12 లక్షలు విలువచేసే, సీసీ రోడ్డుకు శనివారం నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంటుపల్లి గ్రామంలో 35 లక్షల రూపాయల విలువచేసే సీసీ రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశానని ఆయన అన్నారు. ఈ గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వ పాలన లో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని ఆయన అన్నారు. సీఎంరేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక ఇందిరమ్మ ఇండ్లు కట్టించామని తెలిపారు మహిళలకు. ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంటు రేషన్ రైతుకు రెండు లక్షల రుణమాఫీ , సన్నబియము మండల అభివృద్ధి విషయంలో ముందుంటామని అన్నారు. దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, రాష్ట్ర యువ నాయకులు ఎడవల్లి వల్లభ్ రెడ్డి, సూపరిటెంట్ భువనగిరి రమేష్, సైదా బేగం, వివేక్ రెడ్డి, ముంగి శివ మారయ్య నర్సింగ్ విజయకుమార్ గౌడ్, కొండా శ్రీనివాస్ రెడ్డి, నందికొండ మట్టారెడ్డి మేరెడ్డి, పోలే రవి, వెంకట్ రెడ్డి రూపని కృష్ణయ్య, మహమ్మద్ జానీపాషా శిరసాల , యాదగిరి, మల్లేష్, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 16:*



అనుముల మండలం పంగవానికుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని అల్వాల్ అడ్డరోడ్డులో నివసిస్తున్న షేక్ మిన్మూల్లా కు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మాజీ సర్పంచ్ దశరథ, అల్వాల డీలర్ శ్రీనివాస రెడ్డి,ఓర్సు కొండలు,చామల జయంత్ రెడ్డి, కాబోయే సర్పంచ్ మెగావత్ రవి,అల్వాల తండా సీతయ్య, షేక్ ముస్తాఫ, కొడుమూరు వెంకటరెడ్డి, పోలోజు రమేష్ చారి, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జల నాగార్జున రెడ్డి, గజ్జల శివారెడ్డి, షేక్ అబ్దుల్ కరీం మరియు అల్వాల అడ్డరోడ్డు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేయండి

*చింతపల్లి ఆగస్టు 16ప్రభాత వార్త :*

మండల కేంద్రంలో చింతపల్లి ప్రెస్ (ప్రెస్ క్లబ్ )అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బిఎన్ రెడ్డి నీలాద్రి హాస్పిటల్ !!మాల్ పద్మావతి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి బీపి షుగర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయబడతయని తెలిపారు..మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు..

## నల్లగొండ డిఎస్పీ ఉత్తమ అవార్డుకు ఎంపిక.



*నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

నల్లగొండ డిఎస్పీ కె శివరామిరెడ్డి కి ఉత్తమ సేవా పథకం లభించింది. నల్లగొండ పరేడ్ గ్రౌండ్లో జరిగిన 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును డి.ఎస్.పి శివరామిరెడ్డి అందుకున్నారు. నల్లగొండ డిఎస్పీగా పనిచేస్తున్న ఆయన శాంతిభద్ర పరిరక్షణ కోసం కృషి చేయడంతో పాటు ,మాదక ద్రవ్యాలు, గంజాయి వినిమయం ,రవాణా నియంత్రించటంలో భాగంగా డివిజన్ వ్యాప్తంగా నిఘాను పెంచి పలు కేసులు నమోదు చేసి వాటిని చేదించడంలో కృషి చేయడం వల్ల ఈ పతకం లభించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ పథకం తన బాధ్యతలను మరింత పెంచిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు ఆయనను అభినందించారు.

**IN THE COURT OF THE HON'BLE XXVI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS; AT; HYDERABAD.**
**O.P.No. 3173 of 2021**

**Between: -**
D.Aravind.
**...Petitioner.**
**And**
N.Yadaiah and others.
**..Respondents.**

To:
**Respondent No. 1.**
N.Yadaiah S/O Lingaiah, Age: Major, Occ: Owner of vehicle No. TS-05FB-9060, H.No.3-109/1, Cheekatimamidi village, Munugodu Mandal, Nalgonda Dist.
**Respondent No. 3.**
Udari Naresh S/O Bixam, Age: Major, Occ: Driver, R/O: H.No. 4-52/1, Vinayak Nagar, Lakkaram Village, Choutuppal Mandal, Yadadri Bhongir Dist.

Please take notice that the above case filed for compensation under motor vehicle act, against you and others by the petitioner and the said case has been posted to 8.09.2025 for your appearance before this Hon'ble court, therefore you are here by summoned to appear before the above cited Hon'ble court on 8.09.2025 at 10.30 a.m., either in person or through duly instructed advocate failing which an exparte order will be passed against you.

**"BY ORDER OF THE COURT"**
**Sd/- A. SREEDAR REDDY**
ADVOCATE
H.No. 8-6-882, Christian Colony, Sagar Road, Opp. Naveena School, Hasthinapuram, Hyderabad-70.
**Cell: 9848512558**

## ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లకు ఆగస్టు 18 ఆఖరి తేదీ

*అనంతగిరి ఆగస్టు 16 ప్రభాత వార్త:*

రాయడం చదవడం వచ్చి 14 సంవత్సరాలు నిండి ఎలాంటి విద్యార్హత లేకున్నా పదో తరగతి చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తుందని చదువుకోవాలన్ ఆసక్తి ఉండి చదువుకు దూరంగా ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ప్రకటన ద్వారా కోరారు. చదువు మధ్యలో మానేసి పదో తరగతి పూర్తి చేసుకునే వారు.అదే పదవ తరగతి పాస్ అయి ఇంటర్ ఒక సంవత్సరంలోనే పూర్తయ్యే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు.ఇలాంటి అవకాశాలు మళ్ళీ రావని ఆసక్తి ఉన్నవారు లక్ష డిస్టెన్స్ అకాడమీలో అడ్మిషన్లు పొంద వచ్చారన్నారు.ఇంటర్ గ్రూపులు ఎంపీసీ,బైపిసి,హెచ్ సిఇసి,సైన్స్,ఆర్ట్ ఇంగ్లీషు,తెలుగు మీడియాలలో అడ్మిషన్లు చేసుకోవచ్చని అన్నారు.అడ్మిషన్లకు మరిన్ని వివరాలకి లక్ష్య డిస్టెన్స్ అకాడమీ బ్రిలియంట్ స్కూల్ పక్కన నయా నగర్ కోదాడ సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

*కోదాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు తన వివాహ దినోత్సవం సందర్భంగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా శుభకార్యాలు, పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా మొక్కలను నాటి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించాలన్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి యాద సుధాకర్ పెళ్లిరోజు సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో యాదా శ్రీనివాసరావు, జగనీ ప్రసాద్, వెంపటి వెంకటరమణ, బొగ్గారపు రామ్మూర్తి, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, గుడుగుంట్ల సాయి, బెలిదే అశోక్, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మడేలయ్య దేవాలయ ఉత్సవాలు ప్రారంభం



*మునగాల ఆగస్టు 16 ప్రభాతవార్త*

మ్తండల మండల కేంద్రంలో గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక చెరువు గట్టు శివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రజకుల కుల దైవం శ్రీ సీతాలమ్మ సమేత మడేలయ్య స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. నూతన దేవాలయం నందు ఆగస్టు 18న సోమవారం ప్రతిష్టించనున్న సీతాలమ్మ, మడేలయ్యా ,పోతురాజుల విగ్రహాలను స్థానిక శివాలయం నుంచి ట్రాక్టర్ పైకి ఎక్కించి మునగాల గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామంలోని రజక ఆడపడుచులు తమ ఇంటి ముందుకు వచ్చిన స్వామి వారి విగ్రహాలకు నీళ్లు ఆరబోసి ,పసుపు కుంకుమల పూలతో ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగెళ్ల .నాగేశ్వరరావు , దేవాలయ కమిటీకార్యవర్గ సభ్యులు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*చిలుకూరు ప్రభాతవార్త*

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జెండాలను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో ధ్రువ కుమార్. మండల పరిషత్ కార్యాలయం లో స్పెషల్ ఆఫీసర్ రామచంద్ర రావు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై సురేష్ రెడ్డి. ఎం ఆర్ సి కార్యాలయంలో ఎంఈఓ గురవయ్య పిఏసిఎస్ లో చైర్మన్ అలస్కాని జనార్ధన్ హై స్కూల్లో కరుణాకర్ రెడ్డి క్లబ్ లో అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు గ్రంథాలయంలో అధికారి సర్వయ్య. వెటర్నరీ హాస్పటల్లో డాక్టర్ వీరారెడ్డి ఆయా పంచాయతి కార్యాలయాల్లో సెక్రెటరీ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో శిరీష నాగేంద్రబాబు. గిరిబా బు. దొడ్డ సురేష్ ఎస్. కె సొందుమియా. ఎడవెల్లి పుల్లారావు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరిస్తాం

*నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ కు మునగాల మండలం బరాకత్ గూడెం గ్రామానికి చెందిన రెడ్డిపల్లి రాంబాబు 20వేల రూపాయలు విలువచేసే మైక్ సెట్ ను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా దాతను ప్రిన్సిపాల్ ఎం. సాయి ఈశ్వరి ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా నడిగూడెం మాజీ సర్పంచ్ నూనె నాగన్న పదవ తరగతిలో మెరిట్ పొందిన విద్యార్థి బొడ్డు విగ్నేష్ ను అభినందించారు. విద్యార్థి తండ్రి ధన మూర్తిని సన్మానించి పదివేల రూపాయలు నగదు పురస్కారం అందజేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర వస్తువుల అందజేత

*నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

నడిగూడెం మండల కేంద్రంలో వరదల్లో చిక్కుకున్న ఎస్సీ, బీసీ కాలనీలలో 55 కుటుంబాలకు బియ్యం కందిపప్పు చింతపండు కారం పసుపు నూనెప్యాకెట్ ఉల్లిగడ్డలు ఉప్పు సబ్బులు కూరగాయలు తదితర నిత్యవసర వస్తువులు నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు వల్లెపు శ్రీనివాస్ అందజేశారు. తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఒక్కొక కుటుంబానికి 400 రూపాయలు విలువచేసే నిత్యవసర వస్తువులను అందజేశారు. వరద బాధితులకు సహకారం అందించడం తన జీవితంలో ఇదొక గొప్ప సామాజిక సేవ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో పాతకోట్ల శ్రీను, దున్న లింగయ్య, దున్న అర్జున్ ,దున్న గురవయ్య, దున్న రాజు, నోసిన రవి ,తంగేళ్ల ఆనందు, ఎస్.కె బాలెమియా, పల్లపు తిరుమలేష్ ,దేవరంగుల రాము, పల్లపు నాగరాజు ,గుంజ మురళి ,గుంజ శ్రీకాంత్, దేవరంగుల చరణ్ ,దేవరంగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టు ప్రక్కల గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రధాన వీధుల్లో యాదవులు, యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఉట్లు కొట్టారు. విద్యా సంస్థల్లో ఒకరోజు ముందుగానే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల వేషధారణ చూసే వారిని ఆకట్టుకుంది. నడిగూడెం, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, సిరిపురం, వల్లపురం తదితర గ్రామాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉట్లు కొట్టి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రభుత్వ ము సెలవుదినంగా ప్రకటించడంతో పిల్లలు పెద్దలు అంతా ఉట్లుకొట్టే కార్యక్రమంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారు. ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణ అనంతరం తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## స్తంభించిన ప్రజా పాలన



*కోదాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

గ్రామాల్లో పట్టణాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 2వ తారీకు వరకు గ్రామాల్లో అధ్యయనం చేసి ప్రజా సమస్యలను వెలికి తీసి సమస్యల సాధన కోసం ఆందోళనలు, పోరాటాలు చేపడుతున్నట్లు ఆ పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ పట్టణ సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణా ల్లో, ప్రజా ప్రతినిధులు లేక ప్రజా పరిపాలన స్తంభించి సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని వేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మంచినీళ్లు , విద్యుత్ తోపాటు అనేక సమస్యలతో ప్రజల ఇబ్బం ది పడుతున్నా రన్నారు. ఇన్చార్జి పాలనలో అధికారులు పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు . ఇటీవల కురుస్తున్న భారీ తుఫానుల వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారూ.ప్రభుత్వం వెంటనే తుఫాను బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో పర్యటించి సర్వే చేసి సర్వేలో వచ్చిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు . ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు , సిపిఎం జిల్లా నాయకులు జుట్టు కొండ బసవయ్య, పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీను, కెవిపిఎస్ నాయకులు జంగపల్లి సాయికుమార్ పాల్గొన్నారు.




## వదలని వరద తాకిడి





*నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు చెరువులు అలుగు పోస్తుండడంతో వరద తాకిడి వదిలే పరిస్థితి లేకుండా పోయింది. స్థానిక ఎస్సీ, బీసీ కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గృహాల్లోకి నీరు చేరుతుంది. అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయి. ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. చౌదరి చెరువు కలుగుపోస్తుండడంతో మోకాళ్లపైగా నీరు నడిగూడెం ప్రధాన రహదారిపై ప్రవహిస్తుంది. దీంతో గృహాల్లోకి నీరు చేరి ప్రజలు ఉండలేని పరిస్థితి నెలకొంది. సారంగేశ్వర చెరువు అలుగు పోస్తుండడంతో నడిగూడెం నుంచి రత్నవరము, రామాపురం గ్రామాలకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవడంతో వరద ప్రవాహము పెరిగింది. దీంతో రాకపోకలు మరో ఒకటి రెండు రోజులు కొనసాగడం కష్టంగానే మారింది. వరద నీరు ఎస్సీ బీసీ కాలనీలో రహదారులపై ప్రవహిస్తూ గృహాల్లోకి చేరడం ఆ తర్వాత వ్యవసాయ భూముల పైకి ప్రవహిస్తుండడంతో వేసిన వరి నాట్లు నీట మునిగాయి. రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద నీటిని మళ్లింపు చర్యలను చేపట్టారు. అధికారులు పరిశీలించటం తప్ప శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. వరద తాకిడికి అంతర్గత రహదారులు కోతకు గురయ్యాయి. ప్రవాహము తగ్గిన తర్వాత రహదారుల మరమ్మతులు చేపట్టకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. ఎస్సీ, బీసీ కాలనీలో వరద తాకిడికి గురైన బాధితులకు పలు యువకులు శనివారము ఆహార పొట్లాలను అందజేశారు. పలువురు నాయకులు ఆర్థిక సాయం అందించారు. రెండు చెరువుల వద్ద ప్రధాన రహదారులపై బ్రిడ్జిలను నిర్మించి శాశ్వత పరిష్కారము చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నాయకుల సంతాపం

*నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన రైతు నాయకులు సింగారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్వాల రామారావు, సింగిల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, ఆదర్శ రైతు మాజీ డైరెక్టర్ మారిశెట్టి నరసింహారావు, ఈద శ్రీనివాస్ రెడ్డి, తిప్పిరెడ్డి హనుమారెడ్డి, బిశేసిరెడ్డి ,వెంకటరెడ్డి, వెంకటప్ప రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భారీ ఎంకన్న,కాంగ్రెస్ ,సిపిఎం,టిడిపి, బిజెపి, టిఆర్ఎస్ ,రైతు నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి పార్థివ దేహం పై పూల మాలలు వేసి నివాళులర్పించి, సంతాపం తెలిపారు. ఆయన మృతి రైతు సంఘాలకు తీరని లోటు అన్నారు.

## బురదమయంగా పాఠశాల ఆవరణ

*నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

మండలంలోని వల్లపురం గ్రామంలో ఉన్నత పాఠశాల ఆవరణ, ఆటస్థలం



బురదతో నిండిపోయింది. భారీ వర్షాలకు వరద నీటికి బురదమయంగా మారి ఉపాధ్యాయులు, విద్యార్థులు నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఉన్నత పాఠశాల ఆవరణలోనే ప్రాథమిక పాఠశాలను కూడా నిర్వహిస్తున్నారు. బురద, వర్షపు నీరు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. మొరం పోస్తే తప్ప ఆట స్థలము బాగుపడే పరిస్థితి లేదు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా గొంగిడి సునీత జన్మదిన వేడుకలు



*మోటకొండూర్ ఆగస్టు 16 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం బి ఆర్ ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయి లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మాజీ మండల జెడ్పిటిసి పల్లా వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య,మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బొబ్బిలి యాదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, మండల ప్రధాన కార్యదర్శులు ఎగ్గిడి కృష్ణ, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కోశాధికారి చల్లా విజయ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బోట్ల నరసింహ,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య,నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శులు బోట్ల శ్రీనివా స్,జివిలికపల్లి వెంకటేష్,నల్ల జహంగీర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి పన్నాల నవీన్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, నర్సింగ్ యాదవ్, వివిధ గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు సర్పంచులు , మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అవార్డు గ్రహీత భూపాల్ రెడ్డికి అభినందనలు

*చిలుకూరు ప్రభాతవార్త*



చ్రింతలపాలెం మండల ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్ భూపాల్ రెడ్డికి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ చేతుల మీదుగా బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్న సందర్భంగా చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన కృష్ణాపురం గ్రామపంచాయతీ సెక్రటరీ జిల్లా శరత్ కుమార్ ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



*మునగాల ఆగస్టు16 ప్రభాతవార్త*

కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయం లో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోయాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా ఉట్టి కుట్టేందుకు పోటీ పడుతూ సందడిగా ఉత్సవాలనుపాల్గొన్నారు.ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వీక్షి ంచేందుకు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షుడు తూముల వీర స్వామి, యాదవ సంఘం సభ్యులు కాచాని. కృష్ణమూర్తి, లేల్ల లింగ య్య, దాసరి వెంకన్న, గడ్డం లింగయ్య, జంగిలి గోపి, గడ్డం వినోద్, గడ్డం వెంకన్న, పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

*గరిడేపల్లి,ఆగస్టు16, ప్రభాతవార్త*



: గరిడేపల్లి మండలంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడికి డోలారోహణము, శ్రీకృష్ణ తులాభారం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలతో పూజలకు హాజరయ్యారు.నూకల రాంరెడ్డి కుమారుడు గగన్ రెడ్డి,కుమార్తె అనన్య,నూకల గోపిరెడ్డి కుమార్తె ఆరాధ్య చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. సాయంత్రం మండలంలోని అనేక గ్రామాల్లో ఉట్లు కొట్టే కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాలు పంచుకున్నారు.

## భాస్కర్ గౌడ్ జన్మదినం వేడుకలు

*రాజాపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త*

మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాజపేట కు చెందిన విజిలెన్స్ కమిటీ సభ్యులు, రాజాపేట పాల సొసైటీ చైర్మన్, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ ఎప్పటిలాగే తన అభిమానాన్ని చాటుకుంటూ పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందారు. శనివారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని సంధిల భాస్కర్ గౌడ్ నేరుగా కలిసి గొంగిడి సునీతకు ప్రత్యేకంగా బహుమతి అందజేశారు, పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. రక్తదానం చేసి, తన వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేకంగా మొక్కలు నాటారు. జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసారు. గత కొన్ని సంవత్సరాల నుండి పుట్టిన రోజు సందర్భంగా ఏదో ఒక విశేష కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రత్యేకంగా బహుమతులను అందజేస్తూ ఇటు పార్టీ నాయకులకు కార్యకర్తలు కూడా బహుమతులను పంపిణీ చేస్తూ సందిల భాస్కర్ గౌడ్ తన మార్కును కొనసాగించారు. ఈ విషయంపై ఆలేరు నియోజకవర్గంలోని టిఆర్ఎస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. గొంగిడి సునీత మహేందర్రెడ్డి సంధిల భాస్కర్ గౌడ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి గొంగిడి దంపతులకు విధేయుడుగా కొనసాగుతూ సంధిల భాస్కర్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని సోషల్ మీడియాలో పలువురు ప్రశంసించారు.

## అసలే మట్టి రోడ్డు, ఆపై అడుగడుగునా గుంతలు

## రెండు జిల్లాలను కలిపే రోడ్డు పట్ల అధికారుల నిర్లక్ష్యం



*రాజాపేట ఆగస్టు 16 ప్రభాతవార్త*

రెండు జిల్లాలకు వెళ్లేందుకు దూరం తగ్గించే ప్రధానమైన రోడ్డు బీటికి మోక్షం కలగాక పోగా ఉన్న మట్టి రోడ్డుపై కూడా అడుగున గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు పాలకులు అతి ప్రధానమైన ఇట్టి రోడ్డును పట్టించుకోకపోవడం పట్ల ప్రయాణికులు విమర్శిస్తున్నారు. రాజపేమండలంలోని సోమారం గ్రామం నుండి సిద్దిపేట, జనగామ జిల్లా గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్డు లోతైన గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్రఇబ్బందిగా మారింది. నిత్యం ఈ దారిపై ప్రజలు ఏదో ఒక అవసరం, పనులపై అటు బచ్చన్నపేట నుండి చేర్యాల సిద్దిపేట వరకు ఇటు జనగాం వైపు నిత్యం వాహనదారులు వస్తూ వెళ్తుంటారు. నారాయణపురం నుండి రాజాపేట యాదగిరిగుట్టకు వెళ్లేందుకు దూది వెంకటాపురం మీదగా వెళ్లాల్సి వస్తుంది. కావున ఈ రోడ్డును గుంతలు లేకుండా మరమ్మతులు చేయాల్సిందిగా. ఆర్ అండ్ బి అధికారులు ఈ సమస్యపై పరిష్కారం అయ్యేలా చూడాల్సిందిగా ఇరు గ్రామాల ప్రజలు, వాహన చోదకులు ప్రయాణికులు కోరుతున్నారు.

## బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

*రాజపేట ఆగస్టు 16 ప్రభాతవార్త*



బీజేపీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నూతనంగా ఎన్నికైన కొప్పుల యాదిరెడ్డి రాజపేటకు విచ్చేసిన సందర్భంగా శనివారం రాజపేటలో తాజామాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో శాలువతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమ్మరి లక్ష్మణ్, కాసోజు సంపత్, బిర్రు సురేష్, పొన్న సంతోష్, చిగుళ్ల బీరప్ప, ఎర్రగోకుల వినోద్, ఎక్కలేదేవి శ్రీహరి, వేముల బాబురావు, మహమ్మద్ ఖాజా తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్, డ్రమ్స్ బహుకరణ



*తుర్కపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు గ్రామానికి చెందిన పూజారి మల్లేష్ యాదవ్, బాలు యాదవ్ లు సౌండ్ బాక్స్లు, డ్రమ్స్ లను బహూకరించారు. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ స్కూల్లో మౌలిక సదుపాయాల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మి నరసింహా స్వామీవారికి ప్రతేక పూజలు

## చేసిన ఢిల్లీ హై కోర్ట్ జస్టిస్ రాజ్ నిష్ గుప్తా..

*...యాదగిరిగుట్ట ఆగస్టు 16 ప్రభాతవార్త*



య్యాదగిరిగుట్ట శ్రీ లక్షి ్మ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఢిల్లీ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజ్ నీష్ గుప్తా కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు ఐఏఎస్ ఆధ్వర్యంలో దర్శనం ఏర్పాట్లు చేసి ప్రత్యేక స్వాగతం పలికి వేదాశీర్వచనం నిర్వహించిన వేదంపండితులతో ఆశీర్వచనలు అందజేశారు.స్వామి వారి లడ్డు ప్రసాదము అందజేసిన ఆలయ సూపరింటెండెంట్ రాజన్ బాబు పాల్గొన్నారు

## ప్రత్యేక పూజలు చేసిన వెర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

*యాదగిరిగుట్ట ఆగస్టు 16 ప్రభాతవార్త*



య్యాదగిరిగుట్ట శ్రీ లక్షి ్మ నరసింహ స్వామి వారిని తెలంగాణ వెర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు, అందజేశారు.అనంతరం వేదపండితులతో వేద ఆశీర్వాదం అందజేసిన అర్చక స్వాములు.శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదము అందజేసిన ఆలయ అధికారులు. పాల్గొన్నారు

## వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపిక

*రాజాపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త*





యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన అండర్ 15 సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు రాజాపేట మండలంలోని పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. శనివారం ఎంఈఓ, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చందా రమేష్ వివరాలు చెప్పారు. 9వ తరగతి విద్యార్థినులు రంగ అభిక్షి త, నాయిని సుకన్య జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారని ఎంపికైన ఇద్దరు విద్యార్థినులు ఈ నెల 18, 19 తేదీలలో సరూర్ నగర్ లోని వాలీబాల్ అకాడమీలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో మన జిల్లా తరపున పాల్గొంటారని చందా రమేష్ తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థులకు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఏ. ప్రభ కి చందా రమేష్ అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ వస్తువులను స్వంత అవసరాలకు వినియోగం..





*గట్టుప్పల్,16ఆగష్టు,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలం,అంతంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారని అంతంపేటగ్రామ కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి ఐలయ్యపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం ఉపాధిహామీ పనులలో భాగంగా నర్సరీకి రెండు సింటెక్స్ వాటర్ ట్యాంక్‌లను ఒక్కోటి 5వేలలీటర్ల సామర్థ్యం ఉన్నవి అందించబడ్డాయి. కాగా నర్సరీకి ఒకటే ట్యాంకు అవసరం ఉండటంతో, మరోటి రైతువేదికవద్ద ఉంచారు. అయితే ఆ వాటర్ ట్యాంక్‌ను గ్రామశాఖ అధ్యక్షుడు ఐలయ్య తన షెడ్ నిర్మాణపనులకోసం వ్యక్తిగత ఉపయోగానికి తీసుకెళ్లినట్లు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన స్వాతంత్ర్య దినోత్సవంరోజున గ్రామ ప్రజల దృష్టికి వచ్చిన తరువాత, పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్‌అసిస్టెంట్లను ప్రశ్నించగా, మాకు తెలియదు అని సమాధానం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అప్పటికీ సింటెక్‌వాటర్ డ్రమ్ము కనిపించక 15,20 రోజులు అవుతుందని గ్రామస్తులు తెలిపారు. ఇక ఈ విషయంపై ప్రశ్నించిన యువకులపై గ్రామశాఖ అధ్యక్షుడు దౌర్జన్యానికి దిగాడని, "మాది అధికారపార్టీ ...మీ అంతుచూస్తా...." అని బెదిరించాడని యువకులు ఆరోపించారు. గ్రామప్రజలు ఈ ఘటనపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టి సారించి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, గ్రామశాఖ అధ్యక్షపదవి నుంచి ఐలయ్యను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ఉట్ల పండుగ



*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 16*

నార్కట్ పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో శ్రీ కృష్ణ జన్మస్థామి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్లు కొట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో తీళిళీ పార్టీ ప్రచార కార్యదర్శి బాషపాక రవికుమార్, సంఘం అధ్యక్షుడు నల్లమాద రమేష్ బోయిన ఉపాధ్యక్షులు సుధాకర్, ఇట్టబోయిన సైదులు పల్లగోర్ల మల్లేష్, వల్లపూ సైదులు దొంతరబోయిన నరసింహ, బోయిన రాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం స్వాన్ ప్రోత్సహం



*నార్కట్పల్లి ప్రభాత వార్త ఆగస్టు 16*

స్వాన్ ఆధ్వర్యంలో వేముల పుష్ప గారు , ఐతరాజు యాదయ్య , మామిడి సుధాకర్ రెడ్డి, ముజీబ్ గారు మరియు నాగమణి సహకారంతో నార్కట్పల్లి మండల పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో శీళీది 2025 ఫలితాలలో మొదటి ర్యాంకు వారికి 10000 రూపాయలు మరియు ద్వితీయ ర్యాంక్ వారికి 5000 రూపాయలు ప్రైజ్ మనీ అందించడం జరిగింది. మరియు నార్కెట్పల్లి ప్రభుత్వ హై స్కూలు లో శీళీది 2025 మొదటి ర్యాంకు సాధించిన వారికి 10000 రూపాయలు మరియు ద్వితీయ ర్యాంకు సాధించిన వారికి 5000 రూపాయలు ప్రైజ్ మనీ గా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖ్ఞ వ్యవస్థాపక అధ్యక్షులు మామిళ్ళ సత్తిరెడ్డి మరియు ఖ్ఞ టీం మామిడి సుధాకర్ రెడ్డి ,గూడూర్ అంజి రెడ్డి, కన్నబోయిన నరసింహ ,మెరుగు శ్రవణ్ కుమార్ ,నూకల జానయ్య , దామెర ఉదయ్ కుమార్ ,నాగరాజు, ప్రశాంతి మరియు స్వాన్ టీం సభ్యులందరూ. తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన దైద రవీందర్.....!!

*ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 16*

ఈరోజు నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలోని కేతేపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బెల్లంకొండ జానయ్య పద్మ కుమార్తె బెల్లంకొండ అనిత,ప్రధాన కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి,కేతేపల్లి మాజీ ఎంపీపీ పెరమళ్ళశేఖర్,కాసనగోడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి శీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్ల వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి,కోటిరెడ్డి,విటల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేష్, రవి, జనార్దన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



*మోటకొండూర్ ఆగస్టు 16 ప్రభాతవార్త*

హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి. అలాంటి శ్రీకృష్ణ జన్మాష్టమి మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద శనివారం హను మాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో మొదటి బహుమతి





*నేరేడుచర్ల ఆగస్ట్ 16 ప్రభాతవార్త*

సినీ నటుడు చిరంజీవి పుట్టినరోజు సందర్భంగాహైదరాబాద్ లోని రవీం భారతిలోఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి పాటల పోటీలలో భాగంగా నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామానికి పెద్ద పంగు నవ్య మొదటి బహుమతి సాధించగా చిరంజీవి ట్రస్ట్ సభ్యులు బహుమతిని అందజేసి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయి పాటలు పోటీల లో ప్రధమ స్థానం సాధించిన నవ్యను స్థానికులు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు



## మునుగోడు వార్త



## గట్టుప్పల్‌లో సిపిఎం పార్టీ సర్వే...




*గట్టుప్పల్,16ఆగష్టు,ప్రభాతవార్త:*

గ్రామ సమస్యలను వెలికి తీయడానికి సిపిఎంపార్టీ తరుపున గట్టుప్పల మండల కేంద్రంలో సర్వే కొనసాగుతోంది. నాలుగవరోజు 5వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితులను పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనులు చేయకపోవడంతో గ్రామప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి చేయని ప్రజా ప్రతినిధులను ప్రజలు ఓటుతో తరిమికొట్టాలని సిపిఎం పిలుపునిచ్చింది. గ్రామ సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 1న ఎమ్మార్వో ఆఫీస్‌ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యుడు, మండల కార్య దర్శి మల్లేశం, జిల్లా నాయకులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యు లు, టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్, పెద్దగాని నరసింహ, అచ్చిన శ్రీని వాస్, కర్నాటి వెంకటేశం, కర్నాటి యాదయ్య, విశ్వనాథచారి, పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటివైద్యశిభిరం

*గట్టుప్పల్,16ఆగష్టు,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ విడత ఉచిత కంటివైద్యశిభిరం ఆదివారం నిర్వహించనున్నారు. తన మాతృమూర్తి పేరుతో స్థాపించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిభిరం ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే మునుగోడు నియోజవర్గ వ్యాప్తంగా 6 విడతలుగా నిర్వహించిన ఈ శిభిరాలలో4355 మందికి కంటి పరీక్షలు, 1015మందికి విజయవంతంగా కంటి ఆపరేషనన్లు పూర్తి చేయబడ్డాయి. 1వ విడత మునుగోడులో 216మందికి, 2వ విడతలో 108 మందికి, 3వ విడతలో చండూరులో 129మందికి, 4వ విడత నాంపల్లిలో 229మందికి, 5వ విడతలో మర్రిగూడలో 171మందికి, 6వ విడతలో బంగారిగడ్డలో 198మందికి కంటి ఆపరేషన్లు చేయించారు. గట్టుప్పల్‌లో జరుగుతున్న ఈ 7వ విడత శిభిరంకోసం ఇప్పటికే గ్రామాల్లో టామ్‌టామ్ ప్రచారం నిర్వహించగా, స్థానిక నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కంటిసమస్యతో ఎవరూ ఇబ్బంది పడకూడదన్నారు. ప్రతి తల్లిదండ్రికి పెద్ద కొడుకుగా నిలబడి సొంతఖర్చులతో ఆపరేషన్లు చేస్తున్నానని, రాబోయే మూడున్నర ఏళ్లలో కనీసం 10వేలమందికి కంటిశస్త్రచికిత్సలు చేయించడమే లక్ష్యమని తెలిపారు. గట్టుప్పల్ మండల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## స్కూల్ బ్యాగులు,గణిత పరికరాలు. పంపిణీ

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 16*

భారతీయ విద్యాభవన్ పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ,నార్కట్ పల్లి మండలం నక్కలపల్లి వాస్తవ్యులు బండ రమాదేవి మేడమ్ నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 50 వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులను మరియు జామెట్రీ బాక్సులను, సోషల్ ల్యాబ్ పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు మేము ముందుంటామని పాఠశాల ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు చిలుముల బాల్ రెడ్డి, నాగిరెడ్డి లలిత, వెంకటాచారి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పడకేసిన పారిశుద్ధ్య వ్యవస్థ

### సిపిఐఎం చిన్న బొజ్జ వెంకులు....!!

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 16** సిపిఎంకేతేపల్లి ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా సిపిఐఎం మండల నాయకులు ఈరోజు కేతపల్లి మండల కేంద్రంలోని 9వ వార్డులోపర్యటించిగ్రామంలోని ప్రజలను కలుసుకొని ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల అడిగి తెలుసు కున్నారు, ఈ సందర్భంగా సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ హైవే నుంచి కాలనీలోకి వెళ్లేటటువంటి మార్గంలో కాలనీలోకి పోయే బాట పిచ్చి మొక్కలు, పిచ్చి చెట్లతో నిండి గుంతల మయమై మురుగునీరు నిల్వ ఉన్నది, దానితో విష సర్పాల బెడద ఎక్కువై బాటలో నడవటానికి కాలనీవాసులుచాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పారిశుద్ధం లేక దోమలు ఎక్కువై విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన తెలిపారు, వెంటనే గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడివో, కలుగ చేసుకొని బాటలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి బాటలో



మురుగు నీరునిల్వలేకుండాచూడాలని ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా చూడాలని డిమాండ్ చేశారు, గ్రామ పంచాయతీ అధికారులు చూసి చూడంగా వ్యవహరిస్తున్నారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య,మండల నాయకులు లక్కపాక రాజు, వీరబోయిన చౌడయ్య,చెరుపల్లి లింగయ్య,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఈదులూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

*కట్టంగూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త,*



మండలంలోని ఈదులూరు గ్రామం లో ఆదివారం లయన్స్ క్లబ్ అఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షుడు చిక్కు శేఖర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి (లేజర్ సెంటర్) సహకారంతో గ్రామంలో ఉదయం 9గంటల నుంచి మధ్యా హ్నాం 1గంటవరకు ఈదులూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఉచిత వైద్య కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈ వైద్య శిబిరం లో ఉచితంగా కంటి పరీక్షల చేసి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ప్రత్యేక బస్సు లో సూర్యాపేట లయన్స్ ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని, కంటి చుక్కల మందులు, అద్దాలు కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని చిక్కు శేఖర్ వివరించారు. కావున మండల, గ్రామ ప్రజలు ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అర్ధం కృష్ణ వేణి జ్ఞాపకార్థంగా అన్నదానం

*నార్కెట్ పల్లి, ప్రభాతవార్త ఆగస్టు 16*



ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన అర్ధం కృష్ణవేణి, జ్ఞాపకార్థంగా భర్త అర్ధం సత్యనారాయణ, కొడుకు కూతురు కలిసి బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 352 రోజున అన్నదానం చేయడం జరిగింది. పలు రకాల రుచికరమైన వంటలతో అమ్మను స్మరిస్తూ 100మందిని ఆకలి తీర్చుటా చాలా మనశాంతి కలిగింది, వారి కుమారుడు అర్ధం నాగరాజు మట్లడుతూ మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని ని ఇంత పెద్ద ప్రయోజకులని చేసింది, అకాలంగా మా మధ్య నుండి దూరం అయిన మా మదిలో ఎల్లకాలం ఉంటాది.ఈ మనం స్వచ్ఛంద సంస్థ కూడా ఎవరు వచ్చిన రాకున్నా ప్రతిరోజు 100మంది ఆకలి తీర్చటం గొప్ప విషయం అని తెలిపారు.

## సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయించిన గాజుల సుకన్య

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 16*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నాలుగో వార్డ్ శ్రీనివాస ఫంక్షన్ హాల్ రోడ్డు గుంతలు గుంతలు గా ఏర్పడి వాహనదారులు రాత్రి వేళలో ఇబ్బంది పడుతున్నారు, కాలనీవాసులు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లగా కాలనీ వాసుల సమస్యలు గాజుల సుకన్య దృష్టికి తీసుకెళ్లగా,ప్రజలు ఇబ్బంది పడకుండా, రెడ్మిక్స్ పోయించి గుంతలన్ని పూడ్చి ప్రజలకి ఇబ్బంది లేకుండా,నకిరేకల్ అభివృద్ధి ప్రదాత వేముల వీరేశం సహకారంతో సిసి రోడ్లు వేయించి డ్రైనేజీలు నిర్మించి ఈగలు దోమలు రాకుండా శానిటేషన్, శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని ప్రజలతో మాట్లాడిగాజుల సుకన్య శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న దైద రవీందర్

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 16*



ఈరోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని కృష్ణాష్టమిసందర్భంగా నకిరేకల్ యాదవ్ సంఘం ఆహ్వానం మేరకు కృష్ణ జన్మాష్టమి శోభ యాత్ర వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణ భగవాన్ని దర్శించుకొని శ్రీకృష్ణుని గొప్పతనంగురించి ప్రసంగించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, ఈ కార్యక్రమంలో ఏర్పుల రేణుక, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, ఏర్పుల లింగయ్య యాదవ్, కదిరే సైదులు ఏశ బోయిన వెంకట్, ఆరాల వెంకటేశ్వర్లు గుండెబోయిన యాదగిరి, రాజశేఖర్,సతీష్, సోదరులు, సోదరీమణులు, పెద్ద ఎత్తున కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.

## రోడ్డుపై మురుగు నీరు... ఇబ్బందుల్లో ప్రజలు

### చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు

**దేవరకొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త:** దేవరకొండ మున్సిపాలిటీలో ఓ వార్డులో రోడ్డు అధ్వానంగా మారింది. డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతున్న మురుగుతో వాహనదారులు, విద్యార్థులు, పాదచారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇదే దారిలో నిత్యం వందల మంది తమ పనుల నిమిత్తం వెళ్ళుతుంటారు. పట్టించుకోవాలిసిన అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో రోడ్డుపైనే మురుగు నిలుస్తుంది. దాంతో దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. రోగాలు ప్రబలే అవకాశం ఉండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య పనులను గాలికొదిలేయడంతో మురుగు సమస్య మరింత ఇబ్బందిగా మారు తున్నది. మున్సిపాలిటీ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడంతో మురుగు సమస్య ప్రజల పాలిట శాపంగా మారింది.






## పబ్బు దేవేందర్ కు రాజనీతి శాస్త్రములో డాక్టరేట్

*చిట్యాల రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమి నేడు గ్రామానికి చెందిన పబ్బు దేవేందర్ కు ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. రాజనీతి శాస్త్రము విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ చలమల్ల వెంకటేశ్వర్లు పర్య వేక్షణలో తెలంగాణలో వెనుక బడిన తరగతుల రాజకీయ అవగాహన మరియు భాగస్వామ్యం, గౌడ సమాజంపై కేస్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి గాను డాక్టరేట్ ప్రకటించినట్లు ఆయన శనివారం తెలిపారు. దేవేందర్ ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. డాక్టరేట్ సాధించిన దేవేందర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

## స్వతంత్ర సమరయోధుల స్మారక స్థూపాన్ని పరిశీలించివి హనుమంతరావు

*శాలిగౌరారం. ప్రభాతవార్త. ఆగస్టు 16*



శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్మారక స్థూపాన్ని.మాజీ మంత్రి . వి. హనుమంత రావు తో కలిసి పరిశీలించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్. చౌగోని రజిత .శ్రీనివాస్ .గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శంకర్ రెడ్డి వల్లాల మాజీ సర్పంచ్ వెంకటయ్య .నాయకులు పాల్గొన్నారు..

## బాధితుడికి ఎల్ఓసి చెక్కు అందజేత

### ఎమ్మెల్యే వేముల వీరేశం....,!!



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 16** అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన పోతే పాక రాములు (45) సంవత్సరాలు,ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఓ సి ద్వారా మంజూరైన రెండు లక్షల డెభై వేల రూపాయలు, కాఫీను నేడు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం, బాధితుడు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే వీరేశంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్, మట్టి సల్మాన్, బీరం జాన్ రెడ్డి, జటంగి వెంకట్ నర్సయ్య యాదవ్, పరుశరాములు, భయ్యా ముత్తయ, యాదవ్, నాయకులు బాధితుడికి ఎల్ఓసి చెక్కును అందజేశారు.

# బ్రాహ్మణ వెళ్ళెంల ప్రాజెక్టు కింద కాలువలను తవ్వకుండా వదిలేశారు



చెరువులు కుంటలు నింపడానికి అసంపూర్తి కాలువలు వెంటనే పూర్తి చేయాలి.

తుమ్మల వీరారెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్

సిపిఎం ఆధ్వర్యంలో అసంపూర్తి కాలువలను పరిశీలిస్తున్న బృందం

**నల్గొండ రూరల్ ఆగస్టు 16, ప్రభాతవార్త:** సంవత్సరాల గడిచిన బి. వెళ్లేముల ప్రాజెక్టు నేటికీ పూర్తి కాకపోవడం సిగ్గుచేటని అసంపూర్తిగా వదిలేసిన కాలువలను పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామం లో అసంపూర్తిగా వదిలేసిన కాలువలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో నిరక్ష్యం వహించిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రాజెక్టులను పూర్తి చేస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులను గాలికి వదిలేసిందని గాలి మోటార్ లో తిరుగుతున్నారని అన్నారు. శ్రీశైలం సోరంగం మార్గం పూర్తి చేస్తామని కనీసం చనిపోయిన శవాలను కూడా బయటకు తీయలేని దుస్థితి నెలకొన్నదని విమర్శించారు. బి. వెల్లంల ప్రాజెక్టు కేవలం పర్యాటక కేంద్రంగా మారే పరిస్థితి ఉందని ప్రాజెక్ట్ క్రింద కాలువలు ఒక్కటి కూడా పూర్తి చేయలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసమర్థత వల్లనే కాలువలు పూర్తి కావడం లో ద ని దుయ్యబట్టారు. ప్రాజెక్టులకు కాలువలకు డబ్బు లేదనే సాకు సరికాదని తమకు ఇష్టమైన వాటికి నిధులు కేటాయిస్తూ రైతాంగానికి అవసరమైన ప్రాజెక్టులకు నిధులు కేటాయించ కపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ క్రింద ఉన్న అనేక కాలువలకు నిధులు కేటా యించ కుండా పిల్ల కాలువలను వదిలేశారని కేవలం చెరువులు కుంటలు నింపడానికి మాత్రమే ప్రాజెక్టు పనికొచ్చే విధంగా చేశారని అన్నారు వెంటనే పిల్ల కాలువలు పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నిరంధించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు ఇదే పరిస్థితి కొనర సాగితే భవిష్యత్తులో ప్రాజెక్టులపై పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు క్రింద నల్లగొండ మండలంలో చెరువులు కుంటలు నింపడానికి అవసరమైన పిల్ల కాలువలను రోడ్ల వెంట మాత్రమే తీసి మధ్యలో వదిలేయడం ఏమిటని ప్రశ్నించారు. వర్షాలు అధికంగా పడడంతో సాగర్ నీళ్ల సముద్రం పాలవుతున్న ఆ నీటిని నల్లగొండ జిల్లా రైతాంగానికి అందించడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రామాలలో కాలువల వద్దకు వచ్చి రైతులతో మాట్లాడితే పరిస్థితి అర్థం అవుతుందని కలెక్టర్ కార్యాలయంలో కూర్చొని సమీక్ష చేస్తే ఏమి తెలుస్తుందని అన్నారు. వెల్లంల ప్రాజెక్టు పరిసర గ్రామాల రైతులురైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెంటనే కాలువలను పూర్తి చేయకుంటే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని రైతులు హెచ్చరించారు. కాలువల పూర్తి చేయడానికి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న,బొల్లు రవీందర్, మచ్చా యాదయ్య, గ్రామ ల రైతులు మచ్చ యాదయ్య, పందుల బిక్షం, దొడ్లపాటి ప్రతాపరెడ్డి, నాంపల్లి యాదయ్య, ఈర్ల నాగేష్, పీర్ల రాంబాబు, దొడ్లపాటి నర్సిరెడ్డి,ద్దైద భూషణ్ రెడ్డి, కాసర్ల రమాశంకర్, ఎరకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకం వేశారు నిర్మాణాలు మరిచారు

సిపిఎం ప్రజా సమస్యల అధ్యయనంలో బయటపడిన మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల



**నల్గొండ టౌన్ ఆగస్టు 16, ప్రభాత వార్త:** 2007 ఆగస్టులో నల్గొండ పట్టణం లో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి శిలాఫలకం వేసి నిర్మాణం మరిచిన విధానం మైనారిటీల పట్ల ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందని సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు శనివారం సిపిఎం స్థానిక సమస్యల సర్వే లో భాగంగా కలెక్టర్ వెనుక భాగంలో 6 ఎకరాల స్థలంలో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి వేసిన శిలాఫలకాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007లో ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్న కాలంలో నలగొండ పట్టణంలో అద్దె భవనంలో కొనసాగుతున్న మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించడం కోసం 6 ఎకరాల స్థలం కేటాయించి 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. 18 సంవత్సరాలు గడిచిన శిలాఫలకం శిథిలావస్థకు చేరిందే తప్ప పాఠశాలకు పునాది రాయి కూడా పడలేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అభివృద్ధి అంటూ వేసిన శిలాఫలకాలలో నిర్మాణం జరిగినవి ఎన్ని శిథిలావస్థకు చేరినవి ఎన్ని ఒకసారి పరీక్షించుకోవాలని కోరారు నల్గొండ పట్టణంలో మైనారిటీ గురుకుల పాఠశాల అద్దే భవనంలో కొనసాగుతూ మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు ఆటో స్థలం మంచినీటి సదుపాయం లేకుండా బాలికలు విద్య ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. మైనారిటీల పట్ల ఇంత నిరక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణం చేసి బాలికల విద్య కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్ ,గాదె నరసింహ, సలివోజు సైదాచారి, గంజి రాజేష్, లాజర్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై 18న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

యూనియన్ గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపు



**నల్గొండ టౌన్ ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ పిలుపుమేరకు నల్లగొండ జిల్లాలో ఆగస్టు 18 వ తేదీన కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు టీచర్స్ ఆయాలు పెద్ద సంఖ్యలో కదిలి రావాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా కార్యదర్శి బి పార్వతి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తో పాటు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చింది ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను మొత్తం నిర్వీర్యం చేసే పద్ధతిలో ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయమని తెలియజేస్తున్నామని ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మా యూనియన్ ఆరు సంవత్సరాలలో పిల్లలకు అందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదు పీఎం శీ విద్యపైన రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరిగా లేదని ఇది విద్యా బలోపేతానికి చేయకపోగా ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన ఆరు సంవత్సరాలలో పిల్లల మానసిక శారీరక ఎదుగుదలతో కీలక పాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉంది ఐసిడిఎస్ ను రక్షించుకోవాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. ఎందుకంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయడం కోసం గతంలో కూడా అనేక ప్రయత్నాలు చేశారు. మదర్స్ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలకు అప్పజెప్పాలని చూశారు. నగదు బదిలీ ప్యాకెట్ ఫుడ్స్ సీసీ కెమెరాలు బయోమెట్రిక్ తదితర అనేక ఐసిడిఎస్ వ్యతిరేక విధానాలు తెచ్చారు. ఈ విధానాలను అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమరశీల పోరాటాల ద్వారా వెనుకకు తిప్పి కొట్టాలని వారు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ. 18,000 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసినది వాటి అమలు పరచాలని డిమాండ్ చేస్తున్నారు. వీటితోపాటు సంక్షేమాలు కూడా అంగన్వాడి ఉద్యోగులకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు.కావున 18వ తేదీన జరుగు ధర్నాకు టీచర్స్ ఆయాలు అందరూ ఉమ్మడిగా సెలవు పెట్టి ధర్నాకు కదలి రావాలని పిలుపునిస్తున్నారు.




# యుద్ధము వద్దు శాంతి ముద్దు ..

డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్ల మహేష్




**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 16 :** యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదం తో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ యుద్దోన్మాదం ఖండించాలని పాలస్తీనా పై గత ఏడాదిన్నరగా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని ప్రపంచ శాంతిని కాపాడాలన్నారు. ..ప్రపంచ శాంతిని కాపాడాలని ఆగస్టు 18న నల్గొండలో జరిగే శాంతి ర్యాలీలో ప్రముఖులు మేధావులు యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. అమెరికా అండతో ఇజ్రాయిల్ యుద్ధం పేరిట పాలస్తీనాలో చిన్నపిల్లలను సైతం వదల కుండా చంపుతున్నారు, ఇప్పటివరకు 85000 మంది చిన్న, పెద్ద చనిపోయారు లక్షల మంది నిరాశ్రయులయ్యారు, అనేక భవనాలు నేలమట్ట మయ్యాయి. యుద్ధాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నరు అన్ని 245 మంది జర్నలిస్టులను చంపారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని ఐక్యరాజ్యసమితి సూచనలు చేసిన అమెరికా సామ్రాజ్యవాద నియంతృత్వ ధోరణితో వ్యవరిస్తున్న తీరును మేధావులు శాంతికాముకులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, వడ్డగాని మహేష్, గద్దపాటి సుధాకర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్, సైఫ్ జిల్లా నాయకులు పోకల శశి,బొడ్డుపల్లి నరేష్, గంజి రాజేష్,వంశీ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలి

నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు




**నల్గొండ రూరల్ ఆగస్టు 16, ప్రభాత వార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్లగొండ మండలంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీస్ శాఖ రుపోందించిన ప్రత్యేక పోర్టల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని నల్లగొండ రూరల్ ఎస్ఐ దొంగరి సైదాబాబు కోరారు. శనివారం సాయంత్రం నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ మండలంలో గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు ముందస్తుగా సమాచారం తీసుకుంటే మానిటరింగ్ చేయడం చాలా సులభతరం అవుతున్నందున ప్రతి మండపాల నిర్వాహకులు పోర్టల్లో తమ వివరాలు సమర్పించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా [illegible] . వివరాలు ఖచ్చితంగా ఆన్లైన్లో ఉండాలన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏలాంటి డీజేలకు అనుమతులు లేనందున నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఏలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఏలాంటి సందేహాలు వచ్చిన వెంటనే పోలీస్ శాఖను సంప్రదించాలన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతవరణంలో ఆనందోత్సవాల మద్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక ప్రోత్సాహం

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 16 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని మండల విద్యాధికారి మహాదేవరెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు పరీక్షా ఉత్తమ ఫలితాలలో టాపర్లుగా నిలిచిన సందర్భంగా కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 521 మార్కులు సాధించిన పరకాల చరిత్రశ్రీ కి 10000 వేల రూపాయలు, 510 మార్కులు సాధించిన రచ్చ సిరిలకు 7000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు ఉపాధ్యాయుల గైడెన్స్ తో



స్వయంగా కష్టపడి చదివి మండల స్థాయిలో ప్రతిభ కనబరచడం నిజంగా గొప్ప విషయమని, అభినందనీయమని, వారికి ఆర్థిక సహాయం అందించి తోడ్పడటం కెహెచ్ఆర్ ఫౌండేషన్ యాజమాన్యానికి అభినందనీయమని తెలిపారు. అనంతరం విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో మెమొంటోలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాస ఇంద్రారెడ్డి, పరకాల నరసయ్య, యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, కూరెల వినయ్, గడ్డం సతీష్, మాద నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ సేవ పురస్కారం

*ఆత్మకూరు (ఎం),ఆగస్టు 16 ప్రభాతవార్త*



: 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మల్లికార్జున్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ నరేష్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను ఉత్తమ సేవా పురస్కారం లభించినందుకు బిజెపి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఐ మల్లికార్జున్ రావు, నరేష్ పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విధి నిర్వహణలో అంకితభావంతో పని చేశారు. వీరికి సేవా పురస్కారాన్ని అందించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండారు సత్యనారాయణ, మజ్జిగ నరేష్, లోడి వెంకటయ్య, బబ్బురీ శివలింగం, బండారు సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

*బీబీనగర్, ఆగస్టు 16 ప్రభాతవా*



బీబీనగర్ అభివృద్ధిలో కాంగ్రెస్ వైఫల్యంపై బీఆర్ఎస్ గ్రామ శాఖ తరపున చార్జిషీట్ విడుదల కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించడాన్ని బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ తీవ్రంగా ఖండించారు. బీబీనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రహదారి బంగ్లాకు చేరుకోగానే వారిని పోలీసులు అడ్డగించారు. పోలీసులకు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. రహదారి బంగ్లా గేటు ముందే శ్రీ పిట్టల అశోక్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి చార్జ్ షీట్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా



బీఆర్ఎస్ ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ గమాట్లాడుతూ ఎమ్మెల్యే గెలిచి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ నేటి వరకు బీబీనగర్‌లో జరిగిన అభివృద్ధి శూన్యమని, అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే దృష్టి సారించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసుల సహాయంతో ఉద్యమాలను అడ్డుకుంటే, ప్రశ్నించే గొంతులను నొక్కి వేసే ప్రయత్నం చేస్తే రాబోయే రోజుల్లో వారి వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగాడుతామని వారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు గుంటిపల్లి లక్ష్మి నారాయణ, అమృతం శివకుమార్, దేవరకొండ శ్రీనివాస్, మొహమ్మద్ కుతుబుద్దీన్, పంజాల మహేష్ గౌడ్, కట్ట నరేష్, కత్రోత్ శివ, మద్రి శ్రీకాంత్, పొట్ట శ్రీనివాస్, బోయిని కృష్ణ, నరేష్ యాదవ్, రామ్ లక్ష్మణ్, సంతోష్, మహేష్, జానీ పాషా, సద్దాం హుస్సేన్, జలీల్, పిట్టల విజయ్, నరేష్, రాంబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ విప్ సునీత పుట్టినరోజు వేడుకలు

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 16 ప్రభాతవార్త*



: మాజీ ఆలేరు శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్య, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, గ్రామ అధ్యక్షుడు కోరే వెంకన్న, మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ గడ్డం దశరథ గౌడ్, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు శాంతన్ రాజు, ఎలగందుల విజయ్, యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, గడ్డం సతీష్, నాతి రాజు, గట్టు శంకర్, కోమ్మరాజుల శ్రీను, అబ్బసాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపురంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అక్కన్న మాదన్న ఆలయాల్లో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో శనివారం ఘనంగా నిర్వహించారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో మీకు జాముున స్వామికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, విశేషమైన పూజలు చేశారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు శ్రీమన్నారాయణ చార్యులు, జైశ్రీరామ్ లు శ్రీ కృష్ణాష్టమి లీలలు గురించి భక్తులకు వివరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భజనలను, కీర్తనలు చేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఊరేగింపు సేవలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి



పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, వాటికి సంజీవరెడ్డి, సుర్వి వేణు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, టంటం జహంగీర్, గూడూరు నిఖిల్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, ఆకుల శ్రీనివాసులు, ఈవో రుద్ర వెంకటేష్, కందాడి బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలు

*భువనగిరి రూరల్ ఆగస్టు 16 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణం కేంద్రంలోని స్థానిక ఎల్ బి నగర్ లో శనివారం పెద్దమ్మ తల్లి బోనాల పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు భువనగిరి పట్టణ, పరిసర ప్రాంత ప్రజల పై ఉండాలని ఆ అమ్మ వారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, ఎనబోయిన జహంగీర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య,ఉద్యోగ భద్రత కల్పించాలి

*రామన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త*

కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా సిఐటియు పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జిల్లా పంచాయతీ అధికారి చొరవతో ప్రభుత్వం ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డులను శనివారం ఆయన మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డు జారీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని కాకుండా ఆయా రంగాల వారీగా విధులు నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ఉండి చనిపోయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ కల్పించాలని ,వయోభారంతో పని చేస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి వారసులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ లో పేర్లు లేని కార్మికులకు గత 8 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీలో పని చేసే ప్రతి ఒక్క కార్మికునికి ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య, మండల మహిళా కోకన్వీనర్ మంచాల రేణుక, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బూడిద ముత్తయ్య, కాడ యాదమ్మ, గోగు మహేష్, ఉప్పునూతల నర్సింహా, చిత్రకంటి శోభ, కొండగడప నవీన్, శ్యామ్, తుర్కపల్లి రాములు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలి

మిర్యాలగూడ. ఆగష్టు 16 ప్రభాతవార్త:

మంచి సమాజ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించే ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అంకితభావంతో, బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం తన నివాసం వద్ద జిల్లా ఉత్తమ మండల విద్యాధికారిగా అవార్డున అందుకున్న దామరచర్ల మండల సంఘం విద్యాధికారి బాలాజీ నాయక్ కు గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నత రిజర్వేషన్ లో అడక్వసి విధానాన్ని రద్దు చేయాలని, అన్ ట్రెండ్ ఉపాధ్యాయులకు డేటాఫ్ అక్వైరింగ్ ను తొలగించి , సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలనన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం జీవో నెంబర్ 342 అమలు చేయాలని, ఉపాధ్యాయులకు సీనియార్టీ ప్రాధిపదికన జిల్లా ఉపవిద్యాశాఖ ధికారి, మండల విద్యాధికారి, డైట్ లెక్చరర్స్ పదోన్నతుల ను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్



అధ్యక్షులు బాణావత్ సై దులు నాయక్, వస్రా ం నాయక్, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర భగ్గులాల్ నాయ క్, లింగా నాయక్, వెంకట్రాం, తులసి రామ్, విద్యాచందర్, భగవాన్, శీను నాయక్, స్కైలాబ్ నాయక్ తదితరులున్నారు.

# మిర్యాలగూడ

# వార్త

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

త్రిపురారం. ప్రభాతవార్త:





ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను ఇవ్వడం చారిత్రాత్మ కమని, అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ ని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుం దూరు జయవీర్ రెడ్డి అన్నారు. మండలానికి మంజూరైన 881 నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు పదేళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ప్రజా పాలన ప్రగతికి బాట అనే స్ఫూర్తితో సుమారు 18 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీల అమలులో భాగంగా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు.మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం, గృహ లక్ష్మీ పథకంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు తో పాటు గురుకుల, సంక్షేమ వసతి గృహాల్లో విద్యనుభ్యసించే విద్యార్థినులకు కాస్మోటిక్, మె స్ చార్జీలను పెంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఏఎంసీ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, మాజీ వైస్ ఎంపీపీ అవి రెండ్ల మట్టయ్య, నాయకులు ఆలంపల్లి జానయ్య అమరేందర్ రెడ్డి, అంబటి సోమయ్య, అనుముల వెంకట్ రెడ్డి , ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష తదితరులున్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



మిర్యాలగూడ. ఆగష్టు 16 ప్రభాతవార్త

శ్రీ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు గుడిపాటి కోటయ్య యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయానికి ప్రతీకలని, జన్మాష్టమి వేడుకలు జరుపుకోవడం ద్వారా మహాభారత పర్వంలో శ్రీకృష్ణుని ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు అందించవాల్సిన బాధ్యత నేటి తరం పౌరుల మీద ఉన్నట్లు పేర్కొన్నారు. కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు జ్ఞానానికి ప్రతీకలుగా ఉట్లు కొట్టే సాంప్రదాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గంగుల బిక్షం పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్ని బోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య యాదవ్, చిమట మదార్ , పొదిల వెంకన్న, కట్టబోయిన నాగార్జున, జంగా లక్ష్మణ్ యాదవ్, నడ్డి శివకృష్ణ, జొన్నలగడ్డ సాయి, రమాదేవి వెంకట్, మహేష్ యాదవ్, పార్థసారథి , గోపి, కట్టబోయిన లక్ష్మణ్, జడ రాములు, నవీన్ కుర్ర శివప్రసాద్, అంజి, గుడిపాటి లలిత, పొదిలి నళిని, మహేశ్వరి, స్వప్న, మంగ, వివేక్ , హర్షిత, కావ్య గణేష్ ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ మీడియేటర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

మిర్యాలగూడ. ఆగష్టు 16 ప్రభాతవార్త:

మీడియేటర్ల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షుడు ఆకుమర్తి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని బాధలపురం వి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో ది రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. అనంతరం జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడుగా ఆకుమర్తి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూములు, ప్లాట్లు అమ్మకాల, కొనుగోలు లేక పరిస్థితి దుర్భరంగా మారిందన్నన్నారు. ప్రభుత్వం నుండి అర్హులైన అసోసియేషన్ సభ్యులకు ఇండ్ల స్థలాలు అందజేయాలని, ఈఎస్ఐ కార్డులు ఇచ్చి, ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. గతంలో సభ్యులకు అండగా నిలిచానని,



ప్రభుత్వానికి, పాలకులకు సమస్యలను వివరించి పరిష్కరించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కాసుల సత్యం, ఎండి సాజిద్, హరి, అబ్దుల్ మోయిజ్, ఎండి షరీఫ్, శంబయ్య, చారి, బాబా, అన్వర్ పాషా, మన్సూర్ అలీ, దైద పద్మారెడ్డి, గోవింద్ రెడ్డి, బాలు నాయక్, శ్రీను, సైదులు, కందుల శ్రీను, వాజిద్, వసీం, సమీ ఖాద్రి, అశోక్ రెడ్డి, నాగు నాయక్, ఇస్మాయిల్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మోళి క వసతుల కల్పనలో నిరక్ష్యంల్లి తగదు

సిపిఎం. త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పాలన పడకేసిందని మండలంలోని పలు గ్రామపంచాయతీలలోని ఆవాసాలలో మురుగు కాలువల నిర్మాణం, మిషన్ భగీరథ నీటి సరఫరా తదితర మౌలిక వసతులు కల్పనలో నిరక్ష ్యంల్లి తగదని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీ ్మనారాయణ అన్నారు. ప్రజా సమస్యల పై జరిగిన సర్వేలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీ సందర్శించారు. పార్టీ మండల కార్యదర్శి దైద శీను, మండల కమిటీ సభ్యులు గో గుల వెంకయ్య ఎస్ కే జానీలతో కలిసి నిర్వహించిన సర్వేలో ఆయన కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకొని క్షేత్రస్థాయిలో వాటిని పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. సుమారు 50 కుటుంబాలు గ ల ఈ కాలనీలో ఇప్పటివరకు మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ లేదని, మిషన్ భగీరథ నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తాము నిరంతరం ప్రజలతో కలిసి ప్రజా పోరాటాలు చేస్తున్నామని, ఇలాంటి కనీస మోళి క వసతులు కల్పనలో అధికారుల వైఖరి మారకుంటే ప్రజా ఉద్యమాలకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు యాదయ్య రాములు, లింగమ్మ, మొగులమ్మ, యాదగిరి, రవి, సలీం తదితరులు పాల్గొన్నారు.



# చిత్రలేఖన విజేతలను అభినందించిన బాలునాయక్

మిర్యాలగూడ ఆగష్టు 16 ప్రభాతవార్త



భగీరథి ఆర్ట్ ఫౌండేషన్ రాజమండ్రి వారు ఇటీవల నిర్వహించిన 6వ నేషనల్ లెవెల్ చిల్డ్రన్ ఆర్ట్ పోటీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు వివిధ విభాగాలలో వేసిన చిత్రాలకు బంగారు పతకాలు లభించాయి. పదో తరగతి విద్యార్థిని కే లిఖిత, ఏడవ తరగతి సిహెచ్ మోక్షి త్, నాలుగవ తరగతి కి శ్రేణిక్ సాయి, విద్యార్థులు వేసిన చిత్రాలకు బంగారు పతకాలు లభించగా మరో 20 మంది బాలబాలికలకు మెరిట్ సర్టిఫికెట్స్ లభించాయని, చిత్రకారుడు ఇనుగుర్తి విజయ్ కుమార్ తెలిపారు. జాతీయస్థాయి విజేతలకు గెలుపొందిన విద్యార్థులను చిత్రకారున్ని మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ శనివారం అభినందించారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునిగా నాగిరెడ్డి

మిర్యాలగూడ. ఆగష్టు 16 ప్రభాతవార్త



బీజేపీ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షునిగా సజ్జల నాగిరెడ్డి నియ ↄమితులైనట్లు శనివారం తెలిపారు. ఏబీవీపీ విద్యార్థి నాయ ↄకునిగా జాతీయ భావాలతో క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి జిల్లాఉ పాధ్యక్షులు గా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి కి మిర్యాలగూడ అసెంబ్లీ ఇన్చార్జ్ సాధినేని శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం

ఆత్మకూరు(ఎం), ఆగష్టు 16 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయ నిర్మాణదాత కోడూరు మధుసూదన్ రెడ్డి ప్రమీల దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ గౌడ్, రంగ పరశురాములు, కానుకుంట్ల యాదగిరి, గంధం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలి..

నేరేడుచర్ల ఆగస్టు 1 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుకోరారు. శనివారం ఆయన నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ గ్రామానికి చెందిన రావుల సత్యం అనే రైతుకు సంబంధించిన నాటు వేసిన పొలం పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, కల్వర్టు తెగిపోయి సుమారు నాలుగు నుంచి ఐదు లారీల కంకర పొలం నిండా కమ్మి వేసిందని . ఇసుక మేట వేసిందని, కల్వర్టుకు కింది బాగానవున్న అనేక పొలాలు ధ్వంసం కావడం విచారకరమని



అందువల్ల వ్యవసాయ అధికారులు నష్ట అంచనావేసి తగిన పరిహారం అందించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఆ కల్వర్టు వల్ల రైతాగానికి నష్టం వాటిల్లుతుంది తక్షణమే వంతెనకు ఖానాలు నిర్మించాలని ప్రస్తుతం ఉన్నగూనల వల్ల నష్టం జరిగిందని, పొలంలో పేరుకుపోయిన కంకర ఇసుక తీసివేయడానికి వేలాది రూపాయలు ఖర్చవుతుందని ఈ సంవత్సరం పంట పూర్తిగా పోయినట్లేనని అందుకు పెట్టుబడి తో పాటు పంట నష్టాల్ని అంచనా వేయాలని, నేరేడుచర్లకు కల్వలదిన్న గ్రామానికి రోడ్డు తెగిపోవడం వల్ల రాకపోకలు మూసుకుపోయాయి అని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలు యధావిధిగా జరిగేటట్లు చూడాలని రైతులు వ్యవసాయం చేసుకొనేందుకు ట్రాక్టర్ కూడా వెళ్ళే పరిస్థితి లేదని సుమారు పది కిలోమీటర్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని అన్నారు. పొలాలను పరిశీలించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను సామాజిక కార్యకర్త శీలం వీరేంద్ర నాయుడు ఉన్నారు




## అనారోగ్య మహిళకు లయన్స్ క్లబ్ చేయూత

నేరేడుచర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలోనిరాజీవ్ నగర్ కు చెందిన ఆదాంబి అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం 10,500 రూపాయలఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిరంతరం పేద ప్రజలకు సేవ చేయడంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో కొణతం సీతారాంరెడ్డి, బట్టు మధు, యూసుఫ్, సరికొప్పుల నాగేశ్వరరావు, కందిబండ శ్రీనివాస రావు, విశ్వనాథం, శ్రీనివాసరావు, చిలకరాజు శ్రీను, బాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# ఆపదలో ఆదుకుంటున్న సీఎం రిలీఫ్ ఫండ్

గరిడేపల్లి,ఆగస్టు 16, ప్రభాతవార్త :

ఆపదలో పేదలను సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి అన్నారు. శనివారం గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలో అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడుతున్న ఏడుగురు బాధితులకు ఆర్థిక సహాయం కింద 2,84,500 రూపాయలను గ్రామ శాఖ అధ్యక్షుడు యోహాన్ ఆధ్వర్యంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య చేతుల మీదుగా అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేకమంది నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం



జరిగిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందన్నారు. భవిష్యత్‌లో కూడా మండలంలో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. అంతేకాకుండా వారికి కార్పొరేటు వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ, మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణ రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ మూలగుండ్ల సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణప్రసాద్, అమరవరపు ప్రేమ్ నట్టే నరసింహారావు గొల్ల గాని సైదులు, యాదగిరి రెడ్డి, మల్లయ్య, నవీన్, నర్సిరెడ్డి, నరసింహారావు, మాధవరెడ్డి, శంకర్, కృష్ణారెడ్డి, శ్రీను, గోపి, అమరవరపు గిరి, గుగులోతు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు





నేరేడుచర్లఆగస్టు16 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణం మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు. స్థానికశ్రీ కోదండ రామాలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో, సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. ఆలయ పూజారి బృంధావనం తేజ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణుడు విగ్రహానికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేసి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా గృహాల్లో బాలబాలికలను కృష్ణుడి వేషధారాలతో అలంకరించగా ఆకట్టుకున్నారు. దీంతో గృహాలు సందడితో నెలకొన్నాయి. స్థానిక అంజలి స్కూల్లో విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణుడి వేషధారణలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

## నేడు ముత్యాలమ్మ జాతర

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 16 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పాత తాలుకా కేంద్రంలో దశాబ్దాల కాలంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ జాతర ఆదివారం జరగనుంది. పట్టణంలోని ఊరచెరువులో వె లసి ఉన్న పెద్ద ముత్యాలమ్మ తల్లికి ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు తమ కోర్కెలు తీర్చాలని మొక్కులు చెల్లించుకుంటారు. మహిళలు బోనాలతో నడిచి వచ్చి ముత్యాలమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి పాడి పంట క్షేమంగా ఉండాలని, చల్లని దయ తమపై చూపాలని కోరుకొని కోడి పు ంజులు, మేకపోతులు బలి ఇచ్చి ప్రత్యేక పూజలు చేస్తారు. రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లపై ప్రత్యేకంగా ప్రభలను అలంకరించుకొని గుడి చుట్టూ ప్రదక్షిణ లు చేసి తాము పండిస్తున్న పంటలు బాగా



పండాలని, చల్లగా దీవించాలని కోరుకుంటారు. ఈ జాతరకు దేశ విదేశాలలో ఉన్న ఈ ప్రాంతవాసులు ప్ర త్యేకంగా జాతరకు వచ్చి గ్రామ దేవతలైన ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని వెళ్లడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుంది. జాతర సందర్భంగా గు డి వద్ద ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ప్రభలు గుడి చుట్టూ వెళ్లి వచ్చేలా రహదారుల వెంట ఉన్న కంపచెట్లను తొలగించి గుంతలు పూడ్చి రోడ్డు వెడల్పు చేశారు. అలాగే గుడి పరిసర ప్రాంతాలతోపాటు పట్టణంలో రాత్రివేళ వీధి దీపాలు అన్ని వెలిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. హుజూర్‌నగర్ సిఐ జి. చరమందరాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసి శాంతియుతంగా జాతర నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారు. పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ముత్యాలమ్మ జాతరకు వచ్చి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

## వైభవంగా మేళ్లచెరువులో కృష్ణాష్టమి ఉత్సవములు



మేళ్లచెరువు ఆగస్ట్ 16 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కృష్ణాష్టమి ఉత్సవములు, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, మేళ తాళములతో, భజన కోలాటములతో పురవీధుల్లో ఊరేగింపులు, ఉట్టి కొట్టే ఉత్సవము పలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా హోమములు, శ్రావణ అభిషేకములు, సామూహిక కుంకుమార్చనలు, గుడిసేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు ఘనంగా జరి గాయి. ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండరామాలయంలో శ్రావణ అభిషేకములు, మంగళ హారతులు, పారాయణములు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచా ర్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వేపలమాదారంలో వన మహోత్సవం



మేళ్లచెరువు ఆగస్ట్ 16 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాదారంలో శనివారం వన మహోత్స వ కార్యక్రమాల్లో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రామ కా ర్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డి మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించేందుకు, సకాలంలో సరైన వర్షాలు కురిసేందుకు భారీ సంఖ్యలో మొక్కలను నాటి చె ట్లను పెంచేందుకు గ్రామ ప్రజలంతా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, ప్రజలు, గ్రామ పంచా యితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవూరులో ఘనంగా కృష్ణాష్టమి ఉత్సవం



మేళ్లచెరువు ఆగస్ట్ 16 ప్రభాతవార్త

మండలంలోని రేవూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీరుక్మిణీ సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం కృష్ణాష్టమి ఉత్సవములు, శ్రావణ మాసోత్స వములు, ఉట్టి కొట్టే ఉత్సవములు, ఊరేగింపులు, అభిషేకములు, అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసా ద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు, ధర్మకర్తలు, భారీ సంఖ్యలో భక్తులు పా ల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం.



రాజపేట ఆగస్టు 16 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో 79 వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా కే కే ఆర్ పౌండషన్ చెర్మెన్ కంచర్ల. రామచ్చేంద్రారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో 20242025 సంవత్సరం పదవతరగతి లో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థినులకు ప్రథమబహుమతి గా 15000,ద్వితీయ బహుమతి 10000,తృతీయ బహుమతి 5000, అందజేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే వాళ్లకు నెలకు 1000 అందజేస్తనన్నారు. ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత , పంచాయతీ కార్యదర్శి మహేష్, ఉన్నత పాఠశాల విద్యాకమిటి చెర్మెన్ భీమగాని. కవిత,పాలసొసైటీ చెర్మెన్ గుంటి. శ్రీరాములు, తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొంత. సుధాకర్, ఉపాధ్యాయినిఉపాధ్యాయులు, గణపురం. శ్రీకాంత్,కట్లంగురు. మధుసూదనరెడ్డి, శ్రీనివాసరెడ్డి,తుమ్మేటి. కొండల్, సయ్యద్,బడే. నర్సింగరావు, నంగునూరి. శివ, పల్లెపాటి. ప్రవీణ్, గంగు. మిట్టు, గ్రామపెద్దలు, యువకులు ఈ ఉత్సవాలలో పాలుగొన్నారు.

## రాజాపేటలో సునీత జన్మదిన వేడుకలు



రాజాపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన శనివారం గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం7 గంటలకు సునీతా మహేందర్ రెడ్డి పేరున దేవాలయంలో అర్చన నిర్వహించి, అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి, మొక్కలు నాటి ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ సునీత మహేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి తిరిగి ఆలేరుకు ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు హాజరైనారు. అనంతరం యాదగిరిగుట్టలో జరిగే జన్మదిన వేడుకలకు భారీగా తరలి వెల్లి నేరుగా గొంగిడి సునీతకు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 21న పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

తుర్కపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఈనెల 21న పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విగ్రహ దాత కోల సుగుణమ్మ ఆంజనేయులు తెలిపారు..ఈనెల 21న ఉదయం స్థాపిత దేవత హవనం ,మూల మంత్ర జపం ,కుంభాభిషేకం ,గర్త సంస్కారం అనంతరం శ్రీ పాండురంగ ఆశ్రమ వేద పండితులచే యంత్ర ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు .అనంతరం దృక్పలి, పూర్ణాహుతి, బ్రుత్విక్ సన్మానం, బ్రాహ్మణ ఆశీర్వచనం ,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ హాజరవుతున్నారని తెలిపారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## పారుపల్లి విద్యార్థులకు గొడుగులు పంపిణీ



రాజాపేట ఆగస్టు 16 ప్రభాతవార్త

రాజాపేట మండలం పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మృతి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కట్కూరి మల్లారెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు శ్రీరామ్ బేకర్స్ హైదరాబాద్ అధినేత విజయ కుమార్ రెడ్డి వర్షము నుండి కాపాడుకొనుటకు ఒక గొడుగు, బేకరీ స్వీట్స్, కేక్స్ అందజేసారు. గత సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన జూకంటి శశాంక్, రావుల శ్రీవిద్య విద్యార్థులకు రు 2000, 1000 రూపాయల చొప్పున నగదు పురస్కారం అందజేసి అభినందించారు. పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## వేముల ప్రకాష్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

రాజాపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త



రాజాపేట వాసి జీడిమెట్ల ఆర్టీసీ డిపో కండక్టర్ వేముల ప్రకాష్ కు ఉత్తమ అవార్డు దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని జీడిమెట్ల డిపో కండక్టర్ వేముల ప్రకాష్ (255989) అందుకున్నారు. కండక్టర్ వృత్తిలో సేవ, వృత్తిపట్ల నిబద్ధత వల్ల వరించిన అవార్డు తో పాటు డిపో మేనేజర్ కలెక్టర్, ఇతర ఆర్టీసీ ఉద్యోగుల సిబ్బంది ప్రకాష్ ను అభినందించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రాజపేట ఆగస్టు 16 ప్రభాతవార్త



రాజంపేట మండల కేంద్రంలోని అతి మహిమాన్విత పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం (మఠం) లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా చేపట్టారు. ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, రామేశ్వర్ దాస్ మహంత్ లు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయాల ప్రకారం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని ప్రత్యేక తొట్టెలో అధిష్టింపజేసి పూజలు, భజనలు, మంగళ హారతులతో పాటలు పాడి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. శ్రీకృష్ణ భగవానుని వేడుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ప్రాంతం అభివృద్ధి దశలో కొనసాగాలని ఈ సందర్భంగా స్వామివారిని వేడుకున్నారు. తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు సత్యనారాయణ దాస్ మహంత్, రామేశ్వర్ దాస్ మహంత్ లు భక్తులకు వేద ఆశీర్వచనం చేశారు. తన లీలలతో భక్తి, జ్ఞానం, యోగం, మోక్షం ప్రపంచానికి శ్రీకృష్ణుడు తెలియజేశాడని, విష్ణుమూర్తి యొక్క ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణ అవతారమని బాలకృష్ణుడుగా అల్లరి పనులు చేసిన వెన్నదొంగగా మారి తల్లుల మనసు దోచిన కన్నయ్య అల్లరి మనసుకు సంతోషం కలిగిస్తుందని, గోవర్ధనగిరి దారిగా, ఖాళీయ మర్ధనుడిగా, గోపికా లోలుడుగా, అసురసంహారిగా, గీత ప్రభోధకుడిగా కృష్ణుడు ప్రపంచానికి ఇచ్చిన అద్భుత సందేశం మనలను నడిపిస్తుందని సత్యనారాయణ దాస్ రామేశ్వర్ దాస్ మహంతులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులు జన్మధన్యంగా భావించారు.

## యాదగిరి గుట్ట వార్త

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట ఆగస్టు 16 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని!!ఆలేరు అభివృద్ధి ప్రధాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, స్వామివారి వైకుంఠ ద్వారం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య,టౌన్ అధ్యక్షుడు,పాపట్ల నరహరి,లు గజమాల శాలువాతో సత్కరించి జన్మదిన అనంతరం కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు... బీఆర్ఎస్ యువజన యూత్ ఐకాన్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామామల్లేష్, హాజరయ్యారు,ఈ యొక్క ఐకాన్ యూత్ ర్యాలీలో కోలాటాలు,ఒగ్గు డప్పులతో ఆట పాటలతో తెలంగాణ సంస్కృతి బోనలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఆలేరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత హమేందర్ రెడ్డి మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశారని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు...

## ఘనంగా గొంగిడి సునీత జన్మదిన వేడుకలు



తుర్కపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పలుకుల నవీన్ కుమార్, మాజీ సర్పంచులు పోగుల ఆంజనేయులు, ఇమ్మడి మల్లప్ప, సురేష్, హరి నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, నాయకులు జాలిగాం కృష్ణ, భాస్కర్ నాయక్, యాకోబ్, సీతరాజు ,చంద్రమోళి ,వెంకటేష్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

రాజాపేట ఆగస్టు 16 ప్రభాతవార్త

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందామని పిల్లలందరూ పాఠశాలల్లోనే చేర్పించి బాధ్యత వహించాలని మాజీ విద్యా కమిటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ కోరారు. బేగంపేటకు చెందిన నల్ల శ్రావణి ఎస్ఎస్సి లో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించగా బేగంపేట గ్రామ ప్రజలు ఉపాధ్యాయ బృందం హెచ్ఎం శోభ, నవీన్, సంతోష్ రమేష్ ప్రదీప్ యాదగిరి మల్లయ్య కొండల్ రెడ్డి సౌందర్య వీరందరిని ఘనంగా సన్మానించారు.ఎనిమిది సంవత్సరాల నుంచి ఫస్ట్ క్లాస్ వచ్చిన విద్యార్థికి బేగంపేటలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన ప్రముఖ వ్యాపారవేత్త చెక్కిలం నాగరాజు 25వేల రూపాయల నగదు బంగారు పతకం ప్రశంస పత్రం విశ్రాంత ఉపాధ్యాయులు ఎల్లోజుబ్రహ్మచారి అందిచ్చారు. గురువులను సత్కరించారు.




## ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ మంజూరు పత్రాలు పంపిణీ

పెన్ పహాడ్, ఆగస్టు 16 ( ప్రభాత వార్త )

రాష్ట్ర వ్యాప్తంగా హుజూర్నగర్ నుండి సన్నబియ్యం పంపిణి, తిరుమలగిరి నుండి నూతన్ రేషన్ కార్డులు పంపిణి చేయటం మన జిల్లా అదృష్టం అని జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు అన్నారు. శనివారం పెన్ పహాడ్ మండలం అన్నారం బ్రిడ్జి గ్రామంలోని జె ఎస్ ఆర్ కన్వెన్షన్ పంక్షన్ హాల్ లో సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు పెన్ పహాడ్ మండలంకి చెందిన వారికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి చేశారు.. ఈ



కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, పి ఎస్ ఎస్ చైర్మన్లు వెన్న సీతారాం రెడ్డి, జానకిరామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్థికేశయ్య, తహసీల్దార్ ధారావతు లాలు నాయక్ , ఎంపిడిఓ జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆవిష్కరణ

సూర్యాపేట టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం లోని కూడ కూడ రోడ్డు సెంటర్లో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిట్ట కోల సతీష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ పద్మశాలి సంఘం కుల బంధువులందరికీ 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ఎందరో మహానుభావుల త్యాగఫలమే భారత దేశ స్వాతంత్రానికి కారణమన్నారు అందులో ముఖ్యంగా పద్మశాలి సంఘం ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరన్నారు లక్ష్మణ్ బాపూజీ స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని కూడా గడిపారన్నారు అలాగే తెలంగాణ స్వరాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో కూడా బాపూజీ పాత్ర ఆయన సేవలు మరువలేనిది అన్నారు అందుకే స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అలాంటి మహానుభావుని విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విడమ్ శరత్, కోశాధికారి మిట్ట కోల మధు బాబు, యువజన అధ్యక్షుడు మిట్ట కోల వెంకటేష్, కేతం రమేష్ పాల్గొన్నారు.



## వైద్యం వికటించి మహిళ మృతి

తుంగతుర్తి . ఆగస్టు 16. ప్రభాతవార్త:

మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నూతనకల్ మండలం గోరంట్ల గ్రామానికి చెందిన భయగళ్ళ విజేత (26)కడుపునొప్పి బాధతో తుంగతుర్తి లోని సాయి బాలాజీ ఆసుపత్రికి వచ్చింది. శుక్రవారం సాయి బాలాజీ ఆస్పత్రిలో డాక్టర్ శ్రీనివాస్ వైద్యం చేశాడు దీంతో ఆమెకు కడుపునొప్పి తక్కువ కాకపోవడంతో స్వయంగా డాక్టర్ ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకు వెళ్ళాడు. ఆస్పత్రిలో చికిత్స చేస్తుండగా ఆమె శనివారం మృతి చెందింది. నా భార్య విజేత మృతికి తుంగతుర్తి ఆసుపత్రి డాక్ట రే కారణమని మృతదేహాన్ని తీసుకువచ్చి తుంగతుర్తి లోని ఆసుపత్రి ఎదుట ఉంచి తమకు న్యాయం చేయాలని కోరుతూ ధర్నా చేశారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో మృతురాలి బంధువులు ధర్నా విరమించారు. మృతురాలి భర్త భయగళ్ల శ్రీను ఫిర్యాదు మేరకు ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఆసుపత్రికి తరలించారు





## వరదల్లో నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి



తుంగతుర్తి. ఆగస్టు 16. ప్రభాతవా

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో తుంగతుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో వరదల వల్ల పంట పొలాలు దెబ్బతిన్నాయని, పంట పొలాల దెబ్బతిన్న రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా తుఫాను ప్రభావంతో వర్షాలు విపరీతంగా కురుస్తున్నందున, పంట భూములు మొత్తం జలమయం అయినాయని, వరదల వల్ల అనేక మంది రైతుల పొలాలలో ఇసుక మేటలు వేసిందని, చాలా పంట పొలాలు వరద తాకిడికి గురై కొట్టుకపోయినాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసి నాటుకున్న వరి పొలాలు వరద తాకిడికి గురవడంతో రైతుకు దిక్కుతోచక కన్నీటి పర్యంతం అవుతున్నారని అన్నారు. నష్టపోయిన రైతుల పొలాలను గుర్తించి నష్టపరిహారం చెల్లించి, రైతులను ఆదుకోవాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా రైతే అయినందున,అన్ని ప్రదేశాల్లో పర్యటించి రైతులకు జరిగిన నష్టాన్ని, వారి ఆవేదననే అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం తో పాటు, తిరిగి నాట్లు వేసుకునేందుకు రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, నాయకులు కమటం బుచ్చాలు, కమటం బాబు, ముజ్జిగ వెంకటేష్, నల్లగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాని అంటిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

పెన్ పహాడ్, ఆగస్టు 16( ప్రభాత వార్త)

ప్రపంచ ప్రజాస్వామ్య వ్యవస్థకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తుందిఅని పెన్ పహాడ్ ఎస్సై కాస్తల గోపికృష్ణ అన్నారు. మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలోని చౌరస్తాలో సుమారు 9 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శనివారం సాయంత్రం వేలాది మంది ప్రజల సమక్షంలో పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎస్సై కస్తాల గోపికృష్ణ, మోతే ఎంఈఓ కొండేటి గోపాల్ రావు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని వారన్నారు. రాజ్యాంగాన్ని రాసి పేదవారి బతుకులు వెలుగులు నింపిన మహనీయుడని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఏర్పాటు కృషిచేసిన కమిటీ సభ్యులకు, దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి గోపి, కిన్నెర గోపి, కత్తి ఉపేందర్, కొండేటి సుధాకర్, కొండేటి పవన్, నెమ్మది వీరబాబు,ఉప్పలయ్య, భూక్య సందీప్, నాగయ్య, కొప్పుల నగేష్, కొండేటి ఉప్పలయ్య, మామిడి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ కృష్ణా అష్టమి పూజలు

సూర్యాపేట టౌన్,ఆగస్టు 16, ప్రభాతవార్త

:శ్రీ కృష్ణ జన్మాష్టమి ని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలోని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉన్న గో సమేత శ్రీ కృష్ణ విగ్రహానికి ఆలయ కమిటీ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ మంత్రోచ్చారణ తొ స్వామి వారికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. గోశాల లో ఉన్నా ఆవులకు అనంతరం గో పూజాచేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమం లో దేవాలయం కమిటీ కోశాధికారి బచ్చు శ్రీనివాస్, సభ్యులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, మానసాని రామ్మూర్తి, నరేందర్ నాయుడు, రంగు ముత్యంరాజు, కోటి శర్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మోతె..ఆగష్టు 16 ప్రభాత వార్త.



.శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. రంగులు చల్లుకొని ఉట్టి కొట్టి చిన్నారులు సంబరాలు చేసుకున్నారు. చిన్నారులు కృష్ణుడి , గోపికల వేషధారణలో అలరించారు.

## ప్రభుత్వ సెలవులు కార్పొరేట్ పాఠశాలలకు వర్తించవా

సూర్యాపేట, ఆగస్టు16 , ప్రభాతవార్త

: శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన ది. జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య స్కూలు శనివారం విద్యార్థులతో క్లాసులు నిర్వహిస్తుండగా తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్.. యజమాన్యంతో మాట్లాడి శ్రీ చైతన్య స్కూలు ప్రభుత్వ సెలవు దినాలలో స్కూలు చేరడం బంద్ చేయాలని వారు కోరారు. ప్రభుత్వ సెలవు దినాలలో ప్రవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు రాష్ట్రవ్యాప్తంగా క్లాసులు నిర్వహిస్తున్నారని వాపోయారు. విశ్రాంతి లేకుండా విద్యార్థులను క్లాసులు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఒత్తిడికి గురై కార్పొరేటు విద్యాసంస్థల్లో అధిక శాతం విద్యార్థులు చనిపోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సెలవు దినాలలో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు క్లాసు నిర్వహిస్తుంటే మరి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బోనగిరి అశోక్, రాజబోయిన సుమన్, ఎల్లబోయిన యశ్వంత్, గిరి, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి గా ఆడగడప సైదులు కు అవార్డు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:




ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా ఐఎన్‌పిఆర్ శాఖ రికార్డ్ అసిస్టెంట్ ఆడగడప సైదులు కు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన కృషి, సంక్షేమం కోసం చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. అవార్డును స్వీకరించిన సైదులు సహచరులకు కృతజ్ఞతలు తెలియజేశారు..

# చైతన్య దీపంగా వెలిగిన సుద్దాల హనుమంతు

## అణచివేతపై దిక్కార స్వరం

*గుండాల, ఆగస్టు 16 (ప్రభాతవార్త):*

"పాట పోరాట రూపం" అన్న వాక్యం సుద్దాల హనుమంతు జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ప్రతి ఉద్యమంలో పాటలే ప్రజలకు అస్త్రం. ఈ పాటల శక్తికి దిక్కార స్వరం ఇచ్చి, పోరాట గీతాలను ఆయుధాలుగా మార్చిన వాగ్గేయకారుడు సుద్దాల హనుమంతు.ప్రజా కవిగా పుట్టుక...1910లో యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో లక్ష్మీ నరసమ్మ, బుచ్చిరాములు దంపతులకు జన్మించారు. ఆయన స్థిరపడ్డ ఊరు సుద్దాల గ్రామం కావడంతో, ఆ పేరే ఆయన ఇంటిపేరుగా మారింది. చిన్న వయస్సులోనే పాటల ద్వారా గ్రామ గడపగడప తట్టి ప్రజల హృదయాల్లో మంట రేపాడు.ఉద్యోగం వదలి ఉద్యమంలోకిహైదరాబాద్‌లో వ్యవసాయ శాఖలో చిన్న ఉద్యోగం చేస్తూ, నైజాం నిరంకుశ పాలనపై విమర్శలు చేయడంతో ప్రభుత్వ ఆగ్రహానికి గురయ్యాడు. తన ఆత్మాభిమానం నిలబెట్టుకోవడానికే ఉద్యోగాన్ని వదిలి సుద్దాలకు తిరిగి వచ్చాడు. ఇకపై ఆయన ఆయుధం కలం, పాట, బుర్రకథ మాత్రమే.ఆంధ్ర మహాసభల ప్రభావం1944లో భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్ర మహాసభ ఆయన జీవితానికి మలుపు. మహాసభలో పాల్గొన్న హనుమంతు, నాయకుల ప్రసంగాల ప్రభావంతో పోరాట మార్గం ఎంచుకున్నారు. ప్రతి గ్రామంలో సంఘాలు ఏర్పాటు చేయడానికి పాటల ద్వారా ప్రజలను ప్రేరేపించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో పాత్ర...1946-51 మధ్య తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన కమ్యూనిస్టు పార్టీ సాంస్కృతిక దళానికి నాయకత్వం వహించారు. ఆయన బుర్రకథ వినగానే "గడ్డిపోచ కూడా యుద్ధానికి సిద్ధమవుతుందనేది" ఆ కాలం ప్రజాభిప్రాయం."పల్లెటూరి పిల్లగాడ పసులగాసే మొనగాడా","సంఘం వచ్చిందిరో రైతన్న మనకు బలం తెచ్చిందిరో కూలన్న"వంటి గీతాలు ఆయన గొంతు నుంచి వినగానే ప్రజల్లో ఆత్మవిశ్వాసం ఉప్పొంగేది.దొరల అణచివేతపై ధిక్కార స్వరం...హనుమంతు పాటలు కేవలం వినోదం కాదు; అవి దొరల భూఆక్రమణలు, వెట్టిచాకిరీ దుష్ప్రభావాలను పల్లెసుద్దుల రూపంలో బయటపెట్టాయి. ఉదాహరణకు, రాజంపేట మండలం రేణిగుంటలో "మాభూమి" నాటకం ప్రదర్శన సమయంలో నిజాం సైన్యం దాడి చేస్తే, ఆయన ఒక కర్రను భూమిపై కొడుతూ "వేరు వేరు - దెబ్బకు దెబ్బ" అంటూ ప్రజల్లో ఉత్సాహం నింపి వారిని తరిమికొట్టిన ఘట్టం చరిత్రలో చెరగని గుర్తు.ప్రజల కవి, ఉద్యమ కవి...సుద్దాల హనుమంతు రాసిన ప్రతి పాట ప్రజల భాషలోనే ఉండేది. అందుకే ఆయన గీతాలు గ్రామం నుంచి గ్రామానికి, గుండె నుంచి గుండెకు పాకాయి. "వెట్టిచాకిరి విధానమో రైతన్న, ఎంత జెప్పిన తీరదో కూలన్న" వంటి పదాలతో ఆయన దోపిడీ వ్యవస్థను కూలగొట్టే చైతన్యం నింపాడు.చివరి దశ...క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ 1982 అక్టోబర్ 10న ఆయన జీవన యాత్ర ముగిసింది. కానీ ఆయన సృష్టించిన పాటలు నేటికీ "ప్రజా పోరాటాల రణగీతాలుగా" మారి జీవిస్తున్నాయి.భావితరాలకు పాఠంసుద్దాల హనుమంతు కేవలం కవి కాదు, ఒక యుగానికి ప్రతీక. ఆయన పాటలు, బుర్రకథలు, ప్రజా కళారూపాలు ఈ నేలలోని పోరాటాన్ని భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత మనపై ఉంది. నిజాం నిరంకుశ పాలనను ధిక్కరించిన ఆ గొంతు, నేటి తరానికి కూడా అణచివేతపై పోరాడే స్ఫూర్తినే అందిస్తోంది.



## ఇంటర్ విద్యార్థి దారుణ హత్య

*మిర్యాలగూడ,ఆగస్టు 16 (ప్రభాత వార్త):*





నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ శివార్లలో శనివారం రాత్రి ఇంటర్ విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు, వన్ టౌన్ పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం . ఇందిరమ్మ కాలనీకి చెందిన మాధగోని సత్యనారాయణ, నాగమణి దంపతుల కుమారుడు ఈశ్వర్ గౌడ్ (19) పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కాగా ఇంటి నుంచి వెళ్లిన ఈశ్వర్ మృత దేహం రోడ్డుపై పడి ఉండగా గుర్తించిన స్థానికులు పోలిసులకు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న పోలీసులు యువకుడి గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో యువకుడు హత్య కు గురైనట్లు గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన రాజా రమేష్ యాదవ్

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 16:*

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిని జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్ శనివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి శ్రీకృష్ణుని విగ్రహాన్ని అందజేసి శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియ జేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి సాగర్ నియోజకవర్గం ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వర్షానికి రోడ్లపై కూలిన భారీ వృక్షాలు

*గంగారం ఆగస్టు 16 ప్రభాతవార్త*

భారీ వర్షాలకు కొత్తగూడ నుండి గంగారం వైపు వెళ్లే ప్రధాన మార్గంలో గంగారం మండల పరిధిలో భారీ వృక్షాలు కూలిపోయాయి.అప్రమత్తమైన స్థానిక ఏస్ ఐ రవికుమార్ సిబ్బందితో కలసి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.జేసిబి సహాయం తో రహదారికి అడ్డుగా ఉన్నచెట్లను తొలగించి ,ప్రమాదకరంగా ఉన్న కాల్వర్టుల దగ్గర ఉన్న గుంతలను పూడ్చారు భారీ వర్షాల నేపథ్యంలో వాహనదారులు ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదని ఏస్ ఐ రవికుమార్ విజ్ఞప్తి చేసారు ఈ సహాయక చేర్యాల్లో గంగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బి ఏ ఈ గంగారం యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుక

*కొత్తగూడ ఆగస్టు 16 ప్రభాతవార్త*

త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మనడల కేంద్రం లో జవహర్ లాల్ నెహ్రూ యువజన సంఘం అధ్యక్షులు మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో వేదిక నిర్మించి శ్రీ కృష్ణ ప్రతిమ కొలువు తీర్చి పూజా ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం పూజాది కార్యక్రమాలు అనంతరం కృష్ణ కొలువు వేదిక శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం ఆర్టీసి బస్ స్టాండ్ కృష్ణ ప్రతిమ కొలువు వేదిక నుండి బయలు దేరి చౌరస్తా నుండి అంగడి రోడ్ మీదుగా జే ఎల్ ఎన్ వై సి యూత్ క్లబ్ గల్లీ, గాంధీనగర్ వరకు వెళ్లి, తిరిగి అదే మార్గం లో కృష్ణ కొలువు కృష్ణ కొలువు వద్దకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోక ఉచ్చారణ లతో భక్తులు పరవశించి ఊరేగింపు లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గట్టి వీరలక్ష్మీ ౖ, కృష్ణవేణి, కృష్ణ , వీరస్వామి, సుధాకర్, రాజలింగం, రజిత, లలిత పాపక్క, హేమలత, సుమలత, లలిత, సుష్మ నిరోష , సంతోష శ్రీ సాయి, వంశీకృష్ణ , సంయుక్త శ్రీలత, సారమ్మ , సుజాత, కాలయుక్తి ఈశ్వర్, హర్షవర్ధన్ , ఆర్య వర్ధన్ రమేష్జ, యే సుధ లు పాల్గొన్నారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పల్లకీ మోశారు.శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం లో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు. లేదంటే అజ్ఞాని గా ఉండి అమావాస్య చీకటి పోతాడు , అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం. అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది.జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని శ్రద్ధ తో జ్ఞానం నేర్చుకోవాలని తెలిపారు.




## బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శిగా తడిసిన మల్లారెడ్డి

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 16 ప్రభాతవార్త:*



79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శిగా తడిసిన మల్లారెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉత్కూరి అశోక్ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన తడిసిన మల్లారెడ్డి మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో రాష్ట్ర, జిల్లా నాయకులు కమిటీలో చోటు కల్పించినందుకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. బిజెపి పార్టీ సిద్ధాంతం కి కట్టుబడి పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తామన్నారు. రానున్న ఎన్నికలో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలవడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా గొంగేడి సునీత జన్మదిన వేడుకలు

*గుండాల, ఆగస్టు 16ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో గుండాల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ అధ్యక్షతన శనివారం గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ సునీత మహేందర్ రెడ్డిఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు .ఈ కార్యక్రమంలో గుండాల మండల టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు హాజరైనారు. అనంతరం యాదగిరిగుట్టలో జరిగే జన్మదిన వేడుకలకు భారీగా తరలి వెళ్లి నేరుగా గొంగిడి సునీతకు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్, మాజీ జెడ్పిటిసిరామకృష్ణారెడ్డి ,నాయకులు మద్దుల బాల్ రెడ్డి, మాదరబోయిన ర్నామల్లు, గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, కంచాలఅంజిరెడ్డి ,మూగల శ్రీనివాస్ ,మాదరబోయిన శ్రీనివాస్, జక్కుల బిక్షమయ్య ,కాసం నాగేష్, శోభన్, శ్యామల శ్రీశైలం, వంగాల మల్లేష్ ,ఉదయ్, శివ ,ఇర్ఫాన్ ,బషీర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో ఘనంగా ఉట్టికొట్టే వేడుక

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాత వార్త*

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గూడూరు మండలంలోని పలు గ్రామాలలో శనివారం రాత్రి ఉట్లు కొట్టే పండుగను ఘనంగా నిర్వహి ంచుకున్నారు. కృష్ణాష్టమి పర్వదినం రోజు ప్రత్యేక పూజలతో పాటు ఈ ఉట్లు కొట్టే వేడుకకు కూడా ప్రాధాన్యతనిస్తారు. మండలంలోని అపరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన ఉట్లు కొట్టు వేడుక గ్రామస్తులను ఎంతగానో అలరించింది. అక్కడి యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండు రకాలుగా ఈ వేడుకను అట్టహాసంగా నిర్వహించారు. పలువురు యువకులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. అదేవిధంగా వ వెంగంపేట గ్రామంలో అక్కడి యాదవ సంఘం ఆధ్వర్యంలో, పోనుగోడు గ్రామంలో శ్రీ శివాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కూడా ఈ ఉట్ల పండుగను ఘనంగా నిర్వహించారు. పోనుగోడులో పోటీపడి ఉట్లు కొట్టి ప్రథమ స్థానంలో నిలిచిన యువకులకు 10116/లు నగదు బహుమతిని నిర్వాహకులు అందజేశారు.

## అమెరికా ఆధిపత్య విష కౌగిలిలో దేశాన్ని బందీ చేస్తున్న మోడీ

*రామన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త*

అమెరికా ఆధిపత్యాన్ని నిలువరించడంలో మోడీ ప్రభుత్వం విఫలం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత కాలం నుండి అనేక దేశాలపై ఆర్థికాంక్షలు విధిస్తూ ఆయుధ సంపత్తితో ప్రపంచాన్ని శాసించాలనే యుద్ధోన్మాదంతో అమెరికా ముందుకు పోతుంటే, తన గెలుపు కోసం సహకరించిన నరేంద్ర మోడీ ప్రస్తుతం భారత్ మీద అనేక వాణిజ్య సుంకాలు వేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని అవమానపరిస్తుంటే విశ్వగురువు అని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎందుకు మోనంగా ఉంటుందని ప్రశ్నించారు. ప్రపంచ దేశాలను బెదిరింపులకు గురి చేస్తూ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేస్తున్న అమెరికా పట్ల భారత ప్రభుత్వం మోనం విడాలని అన్నారు. మోడీ, ట్రంప్ మధ్య అవినాభావ సంబంధాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి కట్ట నరసింహ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెల్ల నరసింహ చారి, కందుల హనుమంతు,బోయిని ఆనంద్, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్ ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు,మునికుంట్ల లెనిన్, దేశపాక రవి, గంటపాక శ్రీకృష్ణ, పల్లె సత్యం, తుర్కపల్లి నరేష్, గుణగంటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ

*గుండాల, ఆగస్టు 16:ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులను యూనియన్ రాష్ట్ర నాయకురాలు పుట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బందెల బిక్షపతి ప్రత్యేకంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్య వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 24 గంటలు వెట్టిచాకిరి లా పనిచేస్తూ, తక్కువ వేతనాలతో జీవనోపాధి సాగిస్తున్న కార్మికులు అనేక కష్టాలు పడుతున్నారని గుర్తు చేశారు.ప్రత్యేకించి రాత్రింబవులు తిరుగుతూ ప్రజలకు నీటి సరఫరా బాధ్యతలు నిర్వర్తించే వాటర్ మెన్ల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. కనీసం వారికి గుర్తింపు కార్డులు ఉంటే ప్రభుత్వ, ప్రజా స్థాయిలో గుర్తింపు లభిస్తుందని యూనియన్ భావిస్తోందన్నారు.యూనియన్ తరపున ప్రతి ఒక్క కార్మికునికిజాయినింగ్ తేదీ,పని చేస్తున్న ఊరుప్రస్తుత హోదావంటి వివరాలతో కార్డులు అందజేయబడుతున్నాయని స్పష్టం చేశారు. రేపు జరగబోయే రాష్ట్ర మహాసభలకు ప్రతి గ్రామం నుండి కార్మికులు తప్పనిసరిగా హాజరై తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇటిక్యాల పరశురాములు, సుధా రామచంద్రు, ఆవుల సురేందర్, సిరిపురం యాదయ్య, అల్ల మల్లేష్, పి. ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు

*గుండాల, ఆగస్టు 16 ప్రభాతవార్త*

గుండాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి నిజమైన ప్రజానాయకుడని, మాతృభూమి కోసం తన జీవితాన్ని అంకితం చేసి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని, ఆయన నాయకత్వం వల్ల భారత్‌ను ప్రపంచ వేదికపై గౌరవస్థానంలో నిలబెట్టగలిగారని కొనియాడారు. వాజ్‌పేయి పరిపాలనలో దేశం ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాలలో గణనీయమైన పురోగతి సాధించిందని గుర్తుచేశారు .ఆయన కేవలం రాజకీయ నేతగానే కాకుండా గొప్ప కవి, వాగ్మి, దూరదృష్టి కలిగిన దార్శనికుడు అని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ వెంపటి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆవుల సాయి తేజ, మండల ఎగ్జిక్యూటివ్ రఘుపతి రెడ్డి, తురకల షాపురం శక్తి కేంద్రం ఇంచార్జి ఇమ్మడి నాగరాజు, బీజేపీ సీనియర్ నాయకులు రొయ్యల ఉపేందర్, గుండాల బూత్ అధ్యక్షుడు నల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 16 ప్రభాతవార్త:*

భార్యతో మనస్పర్థల నేపథ్యంలో మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. దీనికి సంబంధించి సీఐ హనుమంతు తెలిపిన వివరాలు ప్రకారం... మండలంలోని మొరిపిరాల గ్రామం మధిర చిన్నగూడెం కు చెందిన పంజాల మల్లేష్ గౌడ్ (32) హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య 2 సంవత్సరాల కూతురు ఉన్నది. ఆ తరువాత భార్యభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో తరచూ గొడవలు పడుతుండేవారు. ఈ క్రమంలో సుమారు నాలుగు, ఐదు నెలల క్రితం భార్య అతనిని విడిచిపెట్టి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర వేదనకు గురై తాగుడుకు బానిసైన పంజాల మల్లేష్ మనస్తాపం చెందాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఎవరూ లేని సమయంలో ఇంట్లో తన లుంగీ తో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ శనివారం తెలిపారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*గుండాల, ఆగస్టు 16 ప్రభాతవార్త*

:మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుఘనంగా జరిగాయి. తాసిల్దార్కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ హరికృష్ణ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎండిఓ దేవేందర్ రావు,పోలీస్ స్టేషన్లో ఎస్సై తేజం రెడ్డి ,సింగిల్ విండో కార్యాలయం వద్ద సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ హైమావతి, ప్రెస్ క్లబ్ వద్ద సిరిపురం దశరథ ,కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఏలూరు రామ్ రెడ్డి ,బిఆర్ఎస్ కార్యాలయం వద్ద ఎండి ఖలీల్ ,బిజెపి కార్యాల విజయ్ రెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్లో ఏఈ నరసింహ, పశు వైద్య కార్యాలయం వద్ద వైద్యాధికారి డాక్టర్ యాకూబ్ ,చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ దుడక ఉప్పలయ్య ,కస్తూరి గురుకుల పాఠశాల వద్ద ఎస్ఓ విజయలక్ష్మి ్మ, మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ జి .రాము లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. రామకృష్ణారెడ్డి నాయకులు ఎండి. ఖలీల్, మద్దుల బాల్ రెడ్డి,మద్దెపురం రాజు ,బబ్బురి సుధాకర్ ,అన్నేపర్తి యాదగిరి, మాదరబోయిన రాంమలు ,నాగేల్లి రమేష్ , జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు

## రవ్వ సత్తమ్మ - శ్రీరాములు జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రోత్సాహకాలు

*రామన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త*



మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థినీ విద్యార్థులకు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రవ్వ అశోక్ కుమార్ తమ తల్లిదండ్రులైన రవ్వ సత్తమ్మ - రవ్వ శ్రీరాములు జ్ఞాపకార్థం పురస్కారాలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తౌటం భిక్షపతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాల కిషన్, విశ్రాంత లెక్చరర్ వల్లాల ఐలయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు శివగల్ల నరసింహ, మద్దెర్ల సత్తయ్య, డాక్టర్ పున్న రామేశ్వరం, డాక్టర్ తవుటం పాండు, ఎర్రం శ్రీనివాస్, నల్ల రమేష్, ఎర్రం గంగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్స్

*వేములపల్లి, ఆగస్టు 16ప్రభాత వా*



వేములపల్లి మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ నందు 6 వ తరగతి నుండి పదవ తరగతి లో మిగిలిన్న సీట్స్ కు మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నందు లీశిది, త్రీశిది, దినిది నందు మిగిలిన సీట్ల భర్తీ కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి. దీన సుజాత తెలియ చేస్తున్నారు.

## తిరుమలగిరి లోఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*తిరుమలగిరి ఆగస్టు 16 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం లో శనివారం శ్రీకృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా జన్మాష్టమి పండుగను జరుపుకున్నారు. సృష్టి స్థితి కారకుడైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని కృష్ణాష్టమి లేదా శ్రీకృష్ణ జన్మాష్టమి లేదా గోకుల అష్టమి అని కూడా అంటారు. శ్రీకృష్ణుడు శ్రావణ బహుళ అష్టమి రోజున రోహిణి నక్షత్రంలో జన్మించినాడు ఈ ఏడాది శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తిరుమలగిరిలో శ్రీకృష్ణుని వేషధారణలో కొమ్ము దుర్గా వేదాస్, గోపికల వేషాధనలో, కొమ్ము చరణ్య, అందరిని అలరించారు.

## టీపీసీసీ సాంస్కృతిక సేనా మండల ఉపాధ్యక్షుడిగా కొమ్ము ఆంజనేయులు

*తుంగతుర్తి. ఆగస్టు 16.ప్రభాతవార్త*



రావులపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఆంజనేయులు టీపీసీసీ సాంస్కృతిక సేనా మండల ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షుడు ఎర్ర అనుదీప్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము ఆంజనేయులు మాట్లాడుతూ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేలు, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు, పీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సాంస్కృతిక సేన నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరశురాములు, మండల అధ్యక్షుడు కొమ్ము అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

*తుంగతుర్తి . ఆగస్టు 16. ప్రభాతవార్త*

కేంద్రంలో ఇటీవల మృతి చెందిన తడకమల్ల రామచంద్రమ్మ, ఎనగందుల జనార్ధన్ అనారోగ్యంతో మృతిచెందారు .విషయం తెలియడంతో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శనివారం మండల కేంద్రంలో బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్ ఎ రజాక్, గుండ గాని రాములు గౌడ్ ,తడకమల్ల రవికుమార్, గోపగాని శ్రీనివాస్ ,తడకమల్ల సైదులు, ఉప్పుల నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి

*వలిగొండ ఆగస్టు 16 ప్రభాతవార్త :*

మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో గత ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి పనులను చేగురి మల్లేశం సొంత నిధుల ద్వారా చేసిన కరపత్రాన్ని శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాద్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అనేక నిధులు వెచ్చించి, యువతకు ఉపాధి కల్పించిన చేగురి మల్లేష్ ను అభినందించి మునుముందు కూడా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని నా వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు రేకల బాలరాజు, చేగురి బాలకృష్ణ, మల్లేశన్న యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంది

భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి.



*వలిగొండ ఆగస్టు 16 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు నూతన రెసిషన్ కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలను కలిపి మొత్తం 27 75 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామని, అంతేకాకుండా నాలుగువేల మంది కుటుంబ సభ్యులను వారి వారి రేషన్ కార్డుల్లో చేర్చడం జరిగిందని, వలిగొండ మండలంలో 6000 మందికి రేషన్ కార్డులు ఇచ్చినట్లు అయిందని అన్నారు. రానివారు నిరాశ పడవద్దని, ఇది నిరంతర ప్రక్రియ అని, రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కొత్త రేషన్ కార్డుల జారీకి అధికారులు కూడా చాలా కష్టపడ్డారని వారికి అభినందనలు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందివ్వలేదని, బై ఎలక్షన్ల సమయంలో మునుగోడు, జహీరాబాద్ లో మాత్రమే రేషన్ కార్డులు అందించారని ఎన్నికల గెలుపు కోసమే రేషన్ కార్డు అందించారు తప్ప ప్రజల సంక్షేమం కోసం ఎన్నడూ పనిచేయలేదని కేవలం ధనార్జనే దేహంగా ప్రభుత్వాన్ని పాలించారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజల సంక్షేమం కోసం నిరుపేదల ఆకలి తీర్చేందుకు, రైతన్నల సంక్షేమం కోసం,నిరుద్యోగ యువత కోసం మహిళా సంక్షేమం కోసం, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు బాగు లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తూ నిరంతరం ఈ ప్రజా ప్రభుత్వంలో, ఇందిరమ్మ రాజ్యంలో పేదల పక్షంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, సివిల్ సప్లై డిఎస్ఓ రోజా రాణి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ దశరథ,ఎంపీడీవో జలంధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు కిష్టయ్య డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంతరెడ్డి, నాయకులు బత్తిని లింగయ్య, సహదేవ్, బద్దం సంజీవరెడ్డి, ఎండి రఉఫ్, నూతి రమేష్, పబ్బు ఉపేందర్ బోస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న,రేఖల బాలరాజు, ప్రభాకర్, బెలిదె నాగేశ్వర్, పాశం స్వామి, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*భువనగిరి రూరల్ ఆగస్టు 16 ప్రభాతవార్త:*





శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక సుమంగళీ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. హాజరైన మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రెటరీ ,యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆ దివ్య మంగళ స్వరూపుడు అయినటువంటి శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలకు హాజరైనందుకు ఎంతో సంతోషంగా ఉందని ఇక్కడ జపమాల కార్యక్రమంలో భాగంగా మహా మంత్ర మెడిటేషన్ జయ శ్రీకృష్ణ చైతన్య, ప్రభు నిత్యానంద వారు భక్తులను ఉద్దేశించి కృష్ణాష్టమి ప్రాముఖ్యతను వివరిస్తూ.. హరే కృష్ణ హరే కృష్ణ,కృష్ణ కృష్ణ హరే హరే,హరే రామ హరే రామ,రామ రామ హరే హరే అంటూ 108 సార్లు ఉచ్చరిస్తే ఆ ఆనుభూతి ఎంతో గొప్పగా ఉందని అన్నారు. ఇక్కడి ఆధ్యాత్మిక పరీక్ష విధానం భక్తి మార్గంలోకి పయనించేలా చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో జిల్లా కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపెల్లి ప్రవీణ్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, సామల రవీందర్, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పి నాగభూషణం, గోపరాజు వెంకన్న, రాధా గోపీజన వల్లభ సఇస్కాన్ సంస్థ భువనగిరి నిర్వాహకులు మాధవ గోపీనాథ్ ప్రభు , సహిష్ణు నీతాయి ప్రభు, విశ్వంభర్ విశాల్ ప్రభు, స్వరూప సిద్ది దాస్ లు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కెనరా విద్యా జ్యోతి పథకం స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమం

బ్రాంచ్ మేనేజర్ వేణుగోపాల్ రావు...

*.ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 16*

కెనరా విద్యా జ్యోతి పథకం కింద నక్రేకల్‌లోని జెడ్ పి హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ నక్రేకల్ బ్రాంచ్ స్కాలర్‌షిప్ పంపిణీ,గత విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు తమ తరగతుల్లో టాపర్‌గా నిలిచిన ఎస్సీ,ఎస్టీ, ప్రతిభ చూపిన బాలికలకు స్కాలర్‌షిప్ ఇవ్వబడింది,స్కాలర్ షిప్ మొత్తం5వ తరగతి నుండి 7వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి మూడు వేల రూపాయలు మరియు 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి ఐదువేల రూపాయలు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ నక్రేకల్ బ్రాంచ్ మేనేజర్ కొల్లూరి వేణుగోపాల్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ రాణి మేడమ్, పాఠశాల సిబ్బందితో పాటు ప్రతిభ చూపిన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి అనుసరణీయం

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 16*



కృష్ణాష్టమి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని యాదవ్ సంఘం సోదరులు ఏర్పాటు చేసిన వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి అనుసరణీయమని అన్నారు, కష్టాలను ఎలా ఎదురుకోవాలో, ద్వేషం ఎలా తగ్గించుకోవాలో గీత చదివితే అవగతమవుతుందని తెలిపారు,అసంపూర్తిగా ఉన్న యాదవ్ సంఘం భవనం నిర్మాణం త్వరలో తన స్వంత నిధులతో పూర్తి చేస్తా అని హామి ఇచ్చారు, ఈ కార్యక్రమం స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, పాస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు, యాదవ సంఘం నాయకులు ఏర్పుల రేణుక, గుండెబోయిన యాదగిరి, కదిరే సైదులు ఏశ బోయిన వెంకట్, తదితరులు పాల్గొన్నారు,

# శాలిగౌరారం ఎస్సై ఉత్తమ అవార్డుకు ఎంపిక

*.నల్లగొండ , శాలిగౌరారం ప్రభాతవార్త*



.ఆగస్టు 16, నల్లగొండ జిల్లా శాలిగౌరారం ఎస్సై డిసైదయ్యకు ఉత్తమ సేవా పథకం లభించింది. నల్లగొండ పరేడ్ గ్రౌండ్లో జరిగిన 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ,ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షణ కోసం కృషి చేయడంతో పాటు , చోరీలు, మాదక ద్రవ్యాలు, గంజాయి వినిమయం , రవాణా నియంత్రించటం లో భాగంగా శాలిగౌరారం స్టేషన్ పరిధిలో నిఘాను పెంచి పలు కేసులు నమోదు చేసి వాటిని చేదించడంలో కృషి చేయడం వల్ల ఈ పతకం లభించినట్లు సైదయ్య తెలిపారు . ఈ పథకం తన బాధ్యతలను మరింత పెంచిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ డి.ఎస్.పి కే శివరామిరెడ్డి ఆయనను అభినందించారు.

# తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉత్తమ శానిటేషన్ ఇన్స్పెక్టర్గా శోభ

*తిరుమలగిరి ఆగస్టు 16 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో పనిచేస్తున్న మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ శోభకు మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు లేకుంటే ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నందుకు ఈమెను శుక్రవారం నాడు 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సివిల్ సప్లై మరియు ఇరిగేషన్ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఇలాంటి అవార్డు వచ్చినందుకు ప్రజల పక్షాన ఉంటూ మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే ముందుంటానని ఆమె అన్నారు ఈ అవార్డు నాది కాదు ప్రజలదేనని ఆమె చెప్పారు.